తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 320 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | బుధవారం 03.06.2026 | పేజీలు : 12 | వెల : 6/-

# ప్రపంచానికే తెలంగాణ గేట్ వే

## ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణే ధ్యేయం.. సీఎం రేవంత్ రెడ్డి

- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం
- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి

విజేత, హైదరాబాద్, జూన్ 02 : ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని భద్రతా దళాల కవాతు, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వరాష్ట్ర అస్తిత్వం కోసం జరిగిన దశాబ్దాల ఉద్యమ పోరాటాలు, అమరుల త్యాగాలను స్మరిస్తూ, తెలంగాణను ప్రపంచానికే గేట్‌వేగా నిలబెట్టేందుకు 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక పత్రంతో 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో ప్రజలంతా పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ 7, 2023న బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కాళోజీ మాటల స్ఫూర్తితో పేదరికం నిర్మూలనే ప్రాధాన్యంగా సాగుతున్న ఈ పాలనలో, స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీలకు..

2

## విద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకుందాం: కేటీఆర్

- జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అద్భుతమైన రోజు అన్న కేటీఆర్
- తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమనే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేసిందని వ్యాఖ్య
- తెలంగాణ అస్తిత్వానికి రక్షణ కవచంలా నిలబడిందన్న కేటీఆర్

2

## అమల్లోకి వచ్చిన తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం

- తెలంగాణలో అమల్లోకి వచ్చిన అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026
- మంగళవారం నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- వృత్తిపరమైన విధుల్లో న్యాయవాదులకు రక్షణ కల్పించడమే లక్ష్యం
- న్యాయవాది మొయిజుద్దీన్ హత్య జరిగిన కొద్ది రోజులకే చట్టం అమలు

2

## దేశంలోనే 32,000 టన్నుల పసిడి.. ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం

### - ప్రధాని మోదీ పిలుపు

- ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు
- బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం
- ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా
- దేశంలో 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయని అంచనా
- ప్రధాని పిలుపును స్వాగతించిన జ్యువెలరీ సంఘాలు, పరిశ్రమ వర్గాలు

విజేత, న్యూ ఢిల్లీ, జూన్ 02 :
ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు.

**ఏటా బిలియన్ల డాలర్లను వెచ్చించి బంగారం దిగుమతి**

భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం. ఈ కారణంగా ఏటా బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది ముడి చమురు తర్వాత దేశ దిగుమతి బిల్లులో అతిపెద్దది. బంగారం దిగుమతులకు చెల్లింపులు యూఎస్ డాలర్లలో చేయాల్సి రావడం వల్ల, రూపాయి విలువపై ఒత్తిడి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు విస్తరిస్తోంది

**దేశంలోని గృహాలు, దేవాలయాల్లో నిరుపయోగంగా వేల టన్నుల బంగారం**

ఈ సమస్యకు పరిష్కారంగానే ప్రధాని రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం దేశంలోని గృహాలు, దేవాలయాల్లో దాదాపు 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిరుపయోగంగా ఉంది. ఈ పాత ఆభరణాలు, నాణేలు, మరియు ఇతర బంగారు వస్తువులను కరిగించి, శుద్ధి చేసి, 99.9% స్వచ్ఛమైన బంగారంగా మార్చవచ్చు. ఈ బంగారాన్ని తిరిగి కొత్త ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం వల్ల దిగుమతుల అవసరం తగ్గుతుంది.

☞ 2

## ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి - భట్టి విక్రమార్క

- అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న మల్లు భట్టి
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రత్యర్థులే లేరని వ్యాఖ్య
- బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని విమర్శ

విజేత, హైదరాబాద్, జూన్ 02 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ 'ఎస్ఐఆర్ మ్యాపింగ్' అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ "భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ" అని ఆయన దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వాలకు, పార్టీలకు ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని.. తాము చేసిన పనులే మాట్లాడతాయని చెప్పారు. ఇప్పటికే జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుందని ఆయన గుర్తుచేశారు. ఇదే క్రమంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం త్వరలోనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

## తమిళనాడులో బీజేపీకి గట్టి షాక్.. పార్టీకి అన్నామలై రాజీనామా!

- జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కు రాజీనామా లేఖ సమర్పణ
- పార్టీ పొత్తులు, అవకాశాలపై తీవ్ర అసంతృప్తి
- త్వరలో సొంతంగా రాజకీయ ఉద్యమం ప్రారంభించే అవకాశం

2

## మమత పార్టీకి భారీ షాక్.. చీలిక దిశగా తృణమూల్ కాంగ్రెస్?

- పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీకి చీలిక ముప్పు
- మహారాష్ట్ర శివసేన తరహా పరిణామాలు ఖాయమంటున్న నేతలు
- మమత సమావేశానికి డుమ్మా కొట్టిన ఎమ్మెల్యేలు, ఇద్దరిపై వేటు
- పార్టీ గుర్తు కోసం 50 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగడుతున్న అసమ్మతి వర్గం!

2

## హైదరాబాద్ పోక్సో కేసు

### - నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు

- మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో 70 ఏళ్ల వృద్ధుడికి శిక్ష
- 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించిన హైదరాబాద్ ప్రత్యేక కోర్టు
- పోక్సో చట్టం కింద దోషిగా తేల్చిన న్యాయస్థానం
- రూ.5,000 జరిమానా విధిస్తూ కీలక తీర్పు

2

## కేసీఆర్ హయాంలో నిరంకుశత్వం.. ఏపీకి మేము వ్యతిరేకం కాదు : కోదండరాం

- కేసీఆర్ హయాంలో నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ కూడా లేదని కోదండరాం మండిపాటు
- అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్య
- ఏపీ నాయకులు ఇక్కడ రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదన్న కోదండరాం

విజేత, హైదరాబాద్, జూన్ 02 :
గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో నిరంకుశ వైఖరి నడిచిందని ఎమ్మెల్సీ, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు కనీసం నిరసన వ్యక్తం చేసుకోవడానికి కూడా ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారని మండిపడ్డారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిజమైన ప్రజాస్వామ్య స్వేచ్ఛ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 12వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, రాష్ట్ర ఆకాంక్షలకు అడ్డుపడితే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అరవై ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కోదండరాం ఈ సందర్భంగా గుర్తుచేశారు. నాడు అప్పటి పాలకులతో ప్రాణాలకు తెగించి కొట్లాడి స్వరాష్ట్రాన్ని తెచ్చుకున్నామని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో నాడు యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ సాధనలో ప్రజలు ఏ విధంగా భాగస్వాములయ్యారో, ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధిలో కూడా ప్రజలంతా తమ వంతు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. సమసమాజ స్థాపన కోసం సాగే పోరాటంలో కలిసివచ్చే ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలకు తూట్లు పొడవాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

# ప్రపంచానికే తెలంగాణ గేట్ వే

## ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణే ధ్యేయం.. సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఆయన ధన్యవాదాలు తెలిపారు. గడిచిన రెండున్నరేళ్లలో రాష్ట్రంలో వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి రూ. 1,56,496 కోట్లు ఖర్చు చేస్తూ రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, ఎంత భారమైనా చివరి గింజ వరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తామని, అలాగే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలను ఆర్థిక శక్తి కేంద్రాలుగా మార్చేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టామని, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలు రూ. 10 వేల కోట్లు ఆదా చేసుకోగా, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. లీగల్ సమస్యలు లేకుండా రికార్డు సమయంలో 67,763 ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేశామని, విద్యా వ్యవస్థ బలోపేతంలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ప్రీ–ప్రైమరీ తరగతులు, జూనియర్ కాలేజీల వరకు మధ్యాహ్న భోజన విస్తరణ, బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం రూ. 22,500 కోట్లతో 4.50 lakhs ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి కేవలం 13 నెలల్లో లక్ష ఇళ్లు పూర్తి చేశామని, సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం నాటికి మిగతా రెండు లక్షల ఇళ్లు పూర్తి చేస్తామని, అలాగే 15.12 లక్షల కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం భోజనం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చొరవతో 4 లక్షల మంది గిగ్ వర్కర్ల భద్రత కోసం చట్టం తెచ్చామని, అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేసేందుకు కె.కేశవరావు, కోదండరాం నేతృత్వంలో కమిటీ వేశామని, గద్దరన్న పేరుతో సినిమా అవార్డులను పునరుద్ధరించామని చెబుతూ, రాష్ట్రంలో విజయవంతంగా చేపట్టిన కుల గణన సర్వే దేశ జనగణనకు రోల్ మోడల్‌గా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా భావిస్తూ దేశ చరిత్రలోనే తొలి సారిగా కోటి రూపాయల ప్రత్యేక బీమాతో పాటు నగదు రహిత ఆరోగ్య పథకం (EHS) అమలు చేయబోతున్నామని ప్రకటించారు. హైదరాబాద్ ప్రగతిని ప్రస్తావిస్తూ ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాన్ని 'క్యూర్' (CURE) సర్వీసెస్ హబ్‌గా, కాలుష్య పరిశ్రమలను బయటకు తరలించేలా హిల్ట్ పాలసీ తెచ్చామని, ఈవీ వాహనాలకు పన్ను మినహాయింపులు ఇచ్చామని, హైడ్రా ద్వారా రూ. 60 వేల కోట్ల విలువైన 1045 ఎకరాల కబ్జా భూములను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వం ఆస్తులు అమ్ముకునే పద్ధతికి స్వస్తి పలికి, ప్రతిష్ఠాత్మక మెట్రో రైల్ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ నుండి కొనుగోలు చేసి ప్రజా ఆస్తిగా మార్చామని, ఫేజ్ 2 మెట్రో విస్తరణ డీపీఆర్‌ను కేంద్రానికి ఇచ్చామని, మూసీ ప్రక్షాళనతో పాటు 30 వేల ఎకరాలలో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా, శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని ప్రకటిస్తూ, ప్రజా ప్రభుత్వ ఆశయాలకు ప్రజలందరి అండదండలు, ఆశీస్సులు ఉండాలని ముఖ్యమంత్రి కోరారు.

# అమల్లోకి వచ్చిన తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, జూన్ 02 :

తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'అడ్వకేట్ల పరిరక్షణ చట్టం–2026' మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తూ అధికారికంగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ జీఓ నెం.41ను జారీ చేసింది. వృత్తిపరమైన విధుల్లో ఉన్న న్యాయవాదులపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో 'తెలంగాణ అడ్వకేట్ల పరిరక్షణ బిల్లు–2026'ను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ చట్టం ఇప్పుడు అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పుడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ వంటివి కల్పిస్తారు. ఇటీవల హైకోర్టు న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన కొద్దిరోజులకే ఈ చట్టం అమలులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మే 23న మసాబ్ ట్యాంక్‌లోని తన ఇంటి వద్ద మొయిజుద్దీన్‌ను ఒక కారుతో ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టడంతో ఆయన మరణించారు. ఈ కేసులో కాంగ్రెస్ నేత ముజాహిద్ ఆలం ఖాన్, అతని తండ్రి సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వక్ఫ్ ఆస్తుల వివాదమే ఈ హత్యకు కారణమని, రూ.15 లక్షల సుపారీ ఇచ్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారు నిర్భయంగా విధులు నిర్వర్తించడానికి దోహదపడుతుందని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు గతంలో తెలిపారు. కర్ణాటక, రాజస్థాన్ తర్వాత దేశంలో ఇలాంటి చట్టాన్ని తీసుకొచ్చిన మూడో రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం.

### తమిళనాడులో బీజేపీకి గట్టి షాక్..

# పార్టీకి అన్నామలై రాజీనామా!

మొదటిపేజీ తరువాయి..

విజేత, తమిళనాడు , జూన్ 02 :

తమిళనాడు బీజేపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఫైర్ బ్రాండ్ నేతగా పేరు పొందిన అన్నామలై మంగళవారం పార్టీకి రాజీనామా చేశారు. ఢిల్లీలో బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌తో సమావేశమై తన రాజీనామా లేఖను సమర్పించారు. మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలై, 2020లో బీజేపీలో చేరి అనతికాలంలోనే రాష్ట్రంలో కీలక నేతగా ఎదిగారు. అయితే, పార్టీలో తనకు సరైన అవకాశాలు లభించడం లేదని, ముఖ్యంగా 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు పెట్టుకోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీ అధిష్ఠానం ఆయనకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసినప్పటికీ, దానిని ఆయన తిరస్కరించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) 108 స్థానాలతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, బీజేపీ కూటమి పరిమిత స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల తర్వాత పార్టీ నాయకత్వంతో ఆయనకు విభేదాలు పెరిగాయి. రాజీనామా అనంతరం అన్నామలై వెంటనే కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో లేరని, జాతీయవాద భావజాలంతో తొలుత ఒక ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించి, భవిష్యత్తులో దానిని రాజకీయ పార్టీగా మార్చే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా, చెన్నెలో ఆయన మద్దతుదారులు ఇప్పటికే భారీ పోస్టర్లు ఏర్పాటు చేశారు.

# మమత పార్టీకి భారీ షాక్.. చీలిక దిశగా తృణమూల్ కాంగ్రెస్?

విజేత, వెస్ట్ బెంగాల్ , జూన్ 02 :

పశ్చిమబెంగాల్ రాజకీయాల్లో తీవ్ర కలకలం చెలరేగుతోంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలో చీలిక ఖాయమనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మహారాష్ట్రలో శివసేన పార్టీకి ఎదురైన సంక్షోభంలాంటి పరిస్థితే ఇక్కడా పునరావృతం కానుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎదురైన ఓటమి, పార్టీ అంతర్గత పరిణామాలు ఈ వాదనలకు బలం చేకూరుస్తున్నాయి. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ పిలిచిన కీలక సమావేశానికి 80 మంది ఎమ్మెల్యేలకుగాను కేవలం 20 మంది మాత్రమే హాజరవడంతో ఆ సమావేశాన్ని రద్దు చేయాల్సి వచ్చింది. ఇది పార్టీలో అసమ్మతి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది. మరోవైపు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో జూన్ 1న ఇద్దరు ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సాహాలను పార్టీ నుంచి బహిష్కరించారు. దీంతో అసంతృప్తి మరింత పెరిగింది. టీఎంసీ మాజీ నేత, ప్రస్తుత బీజేపీ మంత్రి తపన్ రాయ్ మాట్లాడుతూ, టీఎంసీ చీలిక దిశగా పయనిస్తోందని, అంతర్గత కుమ్ములాటలే దీనికి కారణమని వ్యాఖ్యానించారు. పార్టీ గుర్తు కోసం సుమారు 50 మంది ఎమ్మెల్యేలు ఏకతాటిపైకి వచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. పార్టీని కొందరు హైజాక్ చేశారని బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. కోల్‌కతాలో తన పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మమతా బెనర్జీ భారీ ధర్నా నిర్వహించారు. "నేను పోరాడతాను లేదా చస్తాను" అని తేల్చి చెప్పారు. తమ పార్టీని బలహీనపరిచేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు.

# విద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకుందాం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, జూన్ 02 :

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల తరబడి సాగిన వివక్ష, అవమానాలు, అణచివేతకు ముగింపు పలికిన జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన రోజని ఆయన అభివర్ణించారు. అమరవీరుల త్యాగాలు, ఉమ్మడి ఆత్మగౌరవ పోరాటం వల్లే తెలంగాణ ప్రజలు విముక్తి సాధించారని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉద్యమ కాలంలో వినిపించిన "తెలంగాణ వచ్చుడా... కేసీఆర్ సచ్చుడా" అనే నినాదాన్ని ప్రస్తావిస్తూ.. 60 ఏళ్ల సుదీర్ఘ కలని నిజం చేయడంలో తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు పోషించిన కీలక పాత్రను కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ స్వరాష్ట్ర ఉద్యమంలో కానీ, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కానీ, కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేసిందని స్పష్టం చేశారు. నేటికీ తమ పార్టీ ప్రజల గొంతుకగా నిలుస్తూ... తెలంగాణ అస్తిత్వానికి, ప్రగతికి ఒక రక్షణ కవచంలా నిలబడిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన సాగుతున్న తరుణంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు ఒక ప్రత్యక్ష పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజల సేవ కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త పునరంకితం కావాలని కోరారు. తెలంగాణను దెబ్బతీయాలని చూస్తున్న విద్రోహ, వ్యతిరేక శక్తుల నుండి మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ఈ ఆవిర్భావ దినోత్సవం సాక్షిగా మనమంతా మళ్లీ ఒకసారి ప్రతిజ్ఞ చేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆయన ఘన నివాళులర్పించారు.

# దేశంలోనే 32,000 టన్నుల పసిడి ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం

## - ప్రధాని మోదీ పిలుపు

మొదటిపేజీ తరువాయి..

రీసైక్లింగ్ విధానం ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరం

పరిశ్రమ నిపుణులు సైతం ప్రధాని ప్రతిపాదనను సమర్థిస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సీఈఓ కీయుర్ షా అంచనా ప్రకారం దేశంలో ఉన్న మొత్తం బంగారంలో కేవలం 1% ఏటా రీసైక్లింగ్‌కు వచ్చినా, మన దిగుమతులు 25 నుంచి 30 శాతం వరకు తగ్గుతాయి. స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ పరిశోధన హెడ్ సంతోష్ మీనా మాట్లాడుతూ, వ్యవస్థీకృత రీసైక్లింగ్ విధానం విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా వాణిజ్య లోటును నియంత్రించి, దేశాన్ని ఆత్మనిర్భర్ దిశగా నడిపిస్తుందని వివరించారు.

ప్రధాని పిలుపును జ్యువెలరీ సంఘాలు స్వాగతించాయి. పాత బంగారాన్ని మార్చుకునే వారికి తక్కువ తరుగుతో కొత్త డిజైన్లు అందించే కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించాయి. మరోవైపు బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉండటంతో వివాహాలు, ఉన్నత విద్య వంటి అవసరాల కోసం పాత నగలను మార్చుకోవడం వినియోగదారులకు కూడా లాభదాయకంగా మారింది. మొత్తంమీద దిగుమతి చేసుకునే వినియోగదారుగా కాకుండా, దేశంలో ఉన్న వనరులనే సమర్థంగా వాడుకునే ఆర్థిక వ్యవస్థగా మారాలనేది ఈ పిలుపు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

# హైదరాబాద్ పోక్సో కేసు - నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, జూన్ 02 : హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్ట పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో 70 ఏళ్ల వృద్ధుడికి ప్రత్యేక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. పోక్సో చట్టం కింద దాఖలైన ఈ కేసులో హైదరాబాద్ ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం ఈ కీలక తీర్పును వెలువరించింది. 2023లో చాంద్రాయణగుట్ట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జమీరుద్దీన్ (70) అనే వ్యక్తి మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేసి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన విచారణను ప్రత్యేక పోక్సో కోర్టు నిర్వహించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు జమీరుద్దీన్‌ను దోషిగా నిర్ధారించింది. అతనికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.

విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు - ముఖ్య అతిథిగా పాల్గొన్న కే. కేశవరావు

విజేత మేడ్చల్ ప్రతినిధి జూన్ 2:
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు హాజరయ్యారు. ముందుగా కేశవరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ మణుచౌదరి,డి సీ పి. సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహమ్మద్, విజయెందర్ రెడ్డీలతో కలిసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు కేశవరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధికి తెలంగాణ రైసింగ్ 2047 విసన్ డాకుమెంటను రూపొందించారాని అన్నారు. ఇందువలన తెలంగాణ రూపురేఖలే మారిపోతాయని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన జిల్లాకు చెందిన మూడు కుటుంబ సభ్యులను శాలువా పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. అంతకుముందు కీసర చౌరస్తాలోగల అమరవీరుల స్మారక చిహ్నం వద్ద కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ల తో కలిసి పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ వేడుకలలో జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంధాలయం లో...
రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంధాలయం లో వేడుకలను సంస్థ ఛైర్మెన్ బొంగు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు.

# ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

- ఉద్యమకారుల త్యాగాలతోనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైంది.
- తెలంగాణ సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు మడుపు వేణుగోపాలరావు.
- ఇబ్రహీంపట్నంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

విజేత, ఇబ్రహీంపట్నం : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముందుగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు మడుపు వేణుగోపాలరావు మాట్లాడుతూ... తొలి దశ, మలిదశ ఉద్యమాలలో అందరూ అమరువీరులు ప్రాణాలను అర్పించారని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలు చిరస్మరణీయమని ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమం కోసం నెలకు 25వేల రూపాయల చొప్పున పెన్షన్ అందజేయాలని, ప్రభుత్వం రైలు, బస్సు ప్రయాణంలో ఉద్యమకారులకు ఉచిత ప్రయాణ వసతి కల్పించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారుల డిమాండ్స్ నెరవేర్చకపోతే రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సూరమోని సత్యనారాయణ, తాళ్ల వెంకటేష్ గౌడ్, కొంద్రు రఘుపతి, భర్తకి రాజు, పసునూరి వినోద్, చీమల రామకృష్ణ యాదవ్, ఆముదాల యాదగిరి,

ముదిగొండ రవి, హనుమంతు సుదర్శన్, సోప్పరి యాదగిరి, ముత్యాల మహేష్ సాగర్, గరిగే శేఖర్ గౌడ్, మాదిరి శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్. మెతుకు ఆనంద్

విజేత,వికారాబాద్ ప్రతినిధి :
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ పట్టణం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్. మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్. మెతుకు ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని అన్నారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, తెలంగాణ ప్రజలందరూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సమగ్ర పురోగతి కోసం "తెలంగాణ పునర్నిర్మాణానికి పునరంకితం అవుదాం" అని ప్రతిజ్ఞ చేయించారు.తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రతి

ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాల సాధనకు కట్టుబడి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే నేటి మన తెలంగాణ

- రంగారెడ్డి జిల్లా కోర్ట్ న్యాయమూర్తి శ్రీనివాస్ రావు.
- 15వ అడిషనల్ అదనపు జిల్లా కోర్టు ఇబ్రహీంపట్నం ఆవరణలో జెండా ఆవిష్కరణ.

విజేత, ఇబ్రహీంపట్నం : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 15వ అడిషనల్ అదనపు జిల్లా కోర్టు ఇబ్రహీంపట్నం ఆవరణలో జెండా ఆవిష్కరణ ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా కోర్ట్ న్యాయమూర్తి శ్రీనివాస్ రావు జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ అమరవీరుల సంస్మరణ వారి ప్రాణా త్యాగాల ఫలితమే నేటి మన తెలంగాణ, తెలంగాణ నవనిర్మాణంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రజలు ఎంతో స్ఫూర్తిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం ఉపాధ్యక్షులు ఆకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బి.శ్రీనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ దాసరి శ్రీనివాస్ యాదవ్, స్పోర్ట్స్ సెక్రటరీ పొట్టి గణేష్, లైబ్రరీ సెక్రెటరీ ధనుంజయ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కావ్య, సీనియర్ న్యాయవాదులు అంజన్ రెడ్డి, ముద్దం వెంకటేశం, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జగన్ గౌడ్, నిట్టు పాండు, జక్కుల జగన్, మల్లేష్, మధు, శ్రీశైలం, రామకృష్ణ శ్రీకాంత్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుల త్యాగలు మరువలేనివి

- టీయుడబ్ల్యూజె (హెచ్ - 143) ఇబ్రహీంపట్నం అధ్యక్షులు డా.సూరమోని సత్యనారాయణ

విజేత, ఇబ్రహీంపట్నం : తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగలు మరువలేనివాని టీయుడబ్ల్యూజె (హెచ్ - 143) యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు డా.సూరమోని సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం కేంద్రంలో చెరువు కట్టపై గల అమరవీరుల స్తూపానికి టీయుడబ్ల్యూజె (హెచ్ - 143) యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు డా. సూరమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగలు మరువలేనివని అన్నారు. తెలంగాణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రాణాలను కోల్పోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రనికి సహకరించిన వారి సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మొలుగు శ్రీనివాస్, నియోజకవర్గ తెంజు అధ్యక్షులు వరికుప్పల అశోక్, సీనియర్ జర్నలిస్టులు దశరథ, చెరుకూరి మల్లేష్, హనుమంతు సుదర్శన్, నల్లోల కిషన్ పాల్గొన్నారు.

# సంగీత సాధనతో గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిన ప్రొఫెసర్ కట్ట యాదగిరి

విజేత, ఇబ్రహీంపట్నం : అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్ట యాదగిరి కీబోర్డ్ వాయిద్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి అరుదైన ఘనతను అందుకున్నారు. ఆయన మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 2026 ఫిబ్రవరి 2న జరిగిన అంతర్జాతీయ సంగీత కార్యక్రమంలో ఈ రికార్డు నమోదైంది. ఈ కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కళాకారులు పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల పర్యవేక్షణలో ఆయన విజయవంతంగా ప్రదర్శన పూర్తి చేశారు. అనంతరం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆయన సాధనను అధికారికంగా గుర్తించింది. ఈ నెల మే 29న గచ్చిబౌలిలోని విక్టరీ స్టేడియంలో నిర్వహించిన "అచీవర్స్ మీట్" కార్యక్రమంలో ఆయనకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌కు చెందిన యాదగిరి సాధించిన ఈ విజయం హైదరాబాద్‌కు గర్వకారణంగా నిలిచింది. ఆయన విజయం యువతకు, విద్యార్థులకు, సంగీత సాధకులకు స్ఫూర్తిదాయకంగా మారింది.

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

# మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న యజమానులకు ఫోన్ లు అప్పగింత

**- గణపురం ఎస్ఐ బి అశోక్**

విజేత, గణపురం : గణపురం మండలం గణపురం పోలీసుల ప్రత్యేక చర్యలలో భాగంగా పోగొట్టుకున్న రెండు మొబైల్ ఫోన్లను యజమానులకు అప్పగించారు. ఈ ఫోన్ లు పోగొట్టుకున్న యజమానులు గణపురం మండల కేంద్రానికి చెందిన ల్యాదల రాజమొగిలి,వెల్లంకి జగన్నాథం కి చెందిన మొబైల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొనిగణపురం ఎస్సై బి అశోక్ ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది.ఈ మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు అప్పగించడంలో పోలీస్ సిబ్బంది విక్రమ్ విశేష కృషి చేశారు.ఈ సందర్భంగా ప్రజలు ఎవరైనాతమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను బ్లాక్ చేసి ట్రేస్ చేసుకునే సదుపాయాన్ని వినియోగించుకోవాలని గణపురం ఎస్సై బి.అశోక్ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తమకు అప్పగించినందుకు గణపురం ఎస్ఐకి ,పోలీస్ సిబ్బందికి మొబైల్ ఫోన్ యజమానులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీప్రకాష్**

విజేత, గణపురం : గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీప్రకాష్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ తల్లి విగ్రహం కి పూలమాల వేసి తెలంగాణ గీతం ఆలపించిన తర్వాత జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి,రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరుల త్యాగాలన గుర్తు చేసుకన్నారు,వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించడం జరిగింది,ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసోసియేషన్ నాయకులు, వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాల నాయకులు, మహిళా ఉద్యోగులు ఓ అండ్ ఎం ఉద్యోగ కార్మికులు అర్టీజన్ కార్మికులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వేసవి ఉచిత బాల్ బ్యాట్మెంటన్ క్రీడలు

విజేత, గణపురం : గణపురం మండలం బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు ఎంపీపీ ఎస్ పాఠశాల నందు ఉచిత వేసవి శిక్షణ శిబిరానికి 40 రోజులు పూర్తికాగా ఈ శిబిరాన్ని నిర్వహించే కోచ్ మామిడిశెట్టి రవీందర్ క్రీడాకారులకు వేసవి లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని మెలుకువలు నేర్చుకొని మంచి క్రీడాకారులుగా ఎదగాలని రవీందర్ కోరారు.

# ఘనంగా నారాయణలో ఆవిర్భావ వేడుకలు

**- ముఖ్య అతిథిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వనాఇమ్రాన్**

విజేత,హన్మకొండ జిల్లా బ్యూరోచిఫ్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా హన్మకొండ జిల్లాలో కార్పొరేట్ సంస్థ అయిన నారాయణ విద్య సంస్థలో మంగళవారం జాతీయ పతకాని ఆవిష్కరించి ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగినట్లు ప్రిన్సిపాల్ ఎం రాజశేఖర్ ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వనా ఇమ్రాన్ మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు త్యాగాలా ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.అనంతరం ప్రిన్సిపల్ ఎం రాజశేఖర్ మాట్లాడుతూ...ప్రొపెసర్ జయశంకర్ కృషిని కొనియాడారు, అంతేకాకుండా ఎంతో మంది విద్యార్థుల త్యాగాల వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం అన్నారు.అనంతరం సిఓఎస్ స్కూల్ ప్రిన్సిపల్ డి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఇంత కష్టపడి సాధించుకున్న ఈ రాష్ట్రాన్ని ఇండియాలో ఒక్క గొప్ప రాష్ట్రంగా,పేరు పొందాలనుకుంటున్నారన్నారు రాష్ట్ర ఏర్పాటుకై ప్రాణ త్యాగాలు చేసిన వారి ఆశయాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏ ఓ ఎండి ఆదిల్, ఉపాధ్యాయులు వెంకన్న, విష్ణుప్రియ, సంధ్య,మొగిలి, సత్యనారాయణ, రాజేందర్, హరీష్, కళ్యాణి, రాధికా, ప్రియాంక, మౌనిక, స్వామి సురేష్ సరితదేవి, జ్యోతి, గౌతమి పిఈటీ బాలకృష్ణ ,తదితరఉపాధ్యాయబృందం ఉన్నారు,

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ప్లాస్టిక్ రహిత స్టాల్

- **పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి.**
- **వరంగల్ ను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం: మంత్రి కొండా సురేఖ.**
- **స్టాల్‌ను సందర్శించి అభినందించిన మంత్రి సురేఖ కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

అక్షరవిజేత వరంగల్ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చారిత్రాత్మక కాకతీయులు నిర్మించిన కుశమహల్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు మంగళవారం కనులపండువగా సాగాయి. ఈ సంబరాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రహిత స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ పక్షాన ఈ వైవిధ్యమైన స్టాల్‌ను ఏర్పాటు చేశారు.

**ప్లాస్టిక్ రహిత వరంగల్ మన అందరి బాధ్యత: మంత్రి కొండా సురేఖ**

ఈ ప్రత్యేక స్టాల్‌ను రాష్ట్ర అడవులు పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు కలిసి సందర్శించారు. స్టాల్‌లో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ప్రదర్శనకు ఉంచిన స్టీల్ పాత్రలు జనపనార జూట్ బ్యాగులు కాగితపు సంచులను ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాను సంపూర్ణ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవతో ప్రజల్లో విస్తృతంగా చైతన్యం తీసుకురావాలి అని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల భూగర్భ జలాలు కలుషితమై పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్లాస్టిక్ వాడకానికి చరమగీతం పాడాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ ఇండ్లలో ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్ పాత్రలు, మట్టి పాత్రలు జనపనార కాగితపు సంచులను అలవాటు చేసుకోవాలని సూచించారు ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు పంచాయతీ రాజ్ శాఖ తీసుకుంటున్న ఈ చొరవను మంత్రి సురేఖ కలెక్టర్ సత్య శారదలు అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్ డివిజనల్ పంచాయతీ అధికారులు వేదవతి రాజీవ్ కుమార్ మండల పంచాయతీ అధికారులు తిరుణహరి శేషంజన్ స్వామి పాక శ్రీనివాస్ కూచన ప్రకాష్ అంబటి సునీల్ కుమార్ రాజు శ్రీధర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, పృథ్వి వినోద్ మురళి ఈ పంచాయతీ ఆపరేటర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోట్ పల్లి మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- **ఎంతోమంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం**
- **తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన మహా నాయకుడు కెసిఆర్**
- **బి ఆర్ ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్**

విజేత, వికారాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా కోట్ పల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర జాతీయ జెండా, గులాబీ జెండా ఎగురవేశామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోటిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరి అనిల్ మాట్లాడుతూ, ఎంతోమంది త్యాగాల ఫలితంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొనియాడారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మహేందర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, వైస్ ఎంపీపీ ఉమాదేవి నర్సింలు, మజీ రైతు బంధు అధ్యక్షులు మల్లేశం,సర్పంచులు, జిన్నారం సర్పంచ్ హుస్సేన్, కరీంపూర్ సర్పంచ్ సదత్ పటేల్,ఎంకెపల్లి సర్పంచ్ రవి,కోట్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, మజీ సర్పంచ్ లు రాంచేందర్, గొడ్డలి మల్లయ్య,పెంట రెడ్డి, కృష్ణ,వెంకటయ్య, యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు హాజీ మస్తాన్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ ఎస్టిసెల్ అధ్యక్షులు బాబు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు మైనోదిన్, యాకుబ్,మైపాల్ రెడ్డి ప్రభాకర్,ఉప సర్పంచులు యేసు,నర్సింలు,సురేష్,మైబూబ్,నాయకులు దేవదాస్, మొగులయ్య, అమర్నాథ్ పంతులు,సదానందం,ప్రేమ్ కుమార్, కమాల్ రెడ్డి రవి,సంతు శ్రీనివాస్,గౌరి శంకర్,విజయ్ కుమార్ మొగులయ్య.పైజోదిన్. రాజు అబ్బు సిద్ధిక్ సర్ధార్..శ్రీను నాయక్, మండల నాయకులు వార్డ్ మెంబర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు

విజేత
కరీంనగర్
కరీంనగర్ , పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- లబ్ధిదారులకు పథకాలు పంపిణీ
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**విజేత కరీంనగర్ :** సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సందేశాన్ని వినిపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

**స్టాళ్ల పరిశీలన**

అటవీ శాఖ, డీఆర్డీఓ, పోలీస్ శాఖ, పౌర సంబంధాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పర్యావరణ ఉత్సవాల కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు మొక్కలు నాటారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం. ఐ.పి.యస్

**విజేత కరీంనగర్ :** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే

వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**విజేత, చొప్పదండి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాచొప్పదండిబీజేపీపట్టణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకునినివాళులర్పించారు.జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకుని, అమరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివ శంకర్, జిల్లా నాయకులు మంచికట్ల మల్లేష్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సంగ నరేష్,జిల్లా బీజేవైఎం కార్యదర్శి గుర్రం సమర్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్,పట్టణ ఉపాధ్యక్షులు తడూరి రామకృష్ణ, సిరిపురం గంగారం,అర్ధవెల్లి శ్రీనివాస్, అనుకారి సాయికృష్ణ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి,ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొత్తూరి

అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కల్లెం మనీష్ రెడ్డి,కోటగిరి ప్రశాంత్, ఎగురుల అంజయ్య, పెంచికల అజయ్,కళ్యాణ్,రాజేందర్, ఆదిత్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**విజేత, కరీంనగర్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అమరులు వారి ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి కెసిఆర్ గారి సారధ్యంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం జూన్ 2న అవతరించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ చౌక్ లో బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆవిష్కరించి అనంతరం పార్టీ నేతలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. అంతకముందు తెలంగాణ తల్లికి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణని అభివృద్ధి చేయాలని పదేళ్లలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగంగా కేసీఆర్ నిలిపారని అన్నారు. రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆర్థిక పరిస్థితి తిరోగమనం బాట పట్టిందన్నారు. ఆంధ్రపాలకులు మళ్లీ నీళ్ల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. పోరాటాల ద్వారా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునే పరిస్థితి తిరిగి ఏర్పడిందన్నారు. మళ్లీ తెలంగాణలో ఆంధ్ర పాలకులు పావులు కదుపుతున్నారని, రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. రేవంత్ సర్కార్ పాలనలో రైతులు అరిగోసాలు పడుతున్నారని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఆంధ్ర పాలకుల చేతిలో పెట్టేందుకు రేవంత్ సర్కార్ కుట్రజేస్తుందన్నారు. వారి వెంట పట్టణ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# పండగ వాతావరణంలో ఇందిరమ్మ గృహ ప్రవేశాలు

- జిల్లావ్యాప్తంగా 2,720 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం
- వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**విజేత కరీంనగర్ :** రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామూహిక ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు జరిగాయి.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం అనుపురం, వేములవాడ పట్టణంలోని లాల పల్లె లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ..

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**విజేత కరీంనగర్ :** వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి ఎలగందుల బిక్షపతి అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 1,00,000 రూపాయల విలువ గల యల్ ఓ సి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఇల్లంతకుంటలో ఇందిరమ్మ గృహప్రవేశాలు విద్యార్థులకు సన్మానం

**విజేత కరీంనగర్ :** ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 11 సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలు జరిగాయి అలాగే పెద్ద లింగాపూర్ హై స్కూల్ బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య పంచాయతీ కార్యదర్శి తిరుపతి పాఠశాలల హెచ్ఎంలు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు మహిళా సమైక్య అధ్యక్షు లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తాసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి

**విజేత కరీంనగర్:** తిమ్మాపూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేవ్ మల్హోత్రా ఆర్ ఐ లు కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# జగన్నాధపురంలో వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత, ములకలపల్లి
జగన్నాధపురం పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ గజాతీయ జెండా ఎగుర వేసి జగన్నాధపురం గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ భీమా వంటి పథకాలతో సమాజంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతి ధ్యేయంగా ప్రారంభించారని ఆయన అన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలగం మాధవి సెక్రెటరీ సునీష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వేడుకలో పాల్గొన్నారు

# ఆర్టీవో అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సుభాష్ చంద్ర రెడ్డి

విజేత,వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారిగా సుభాష్ చంద్ర రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇబ్రహీంపట్నం రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుభాష్ చంద్ర రెడ్డి వికారాబాద్ కు బదిలీ కాగా వికారాబాద్ లో విధులు నిర్వహించిన పి వెంకట్ రెడ్డి అసిఫాబాద్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా రవాణా శాఖ అధికారి సుభాష్ చంద్ర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు లైసెన్సులు కలిగి ఉండే వాహనాలను నడపాలని సూచించారు. వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపితే తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. రోడ్డు రవాణా శాఖకు చెల్లించవలసిన బకాయిలను ప్రతి ఒక్కరు తప్పకుండా చెల్లించాలని సూచించారు.

# సుచిత్ర లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత, కుత్బుల్లాపూర్ :
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుచిత్ర సర్కిల్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా మరియు బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది ఎన్నో సంవత్సరాల పోరాటాలు, అమరవీరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా సాధ్యమైందని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి తెలంగాణ పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం "నీళ్లు – నిధులు – నియామకాలు" అనే నినాదంతో సాగి కోట్లాది మంది ప్రజల కలలను సాకారం చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని కాపాడుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కిషన్ రావు, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సమ్మయ్య, గోవర్ధన్ రెడ్డి, కుమార్, రామచంద్ర రెడ్డి, మధుకృష్ణ, కుంట వేణు, చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి, శంకర్, రమణ రావు, మహిళా నాయకురాళ్లు పద్మ, ఇందిర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యుల సమావేశం విజయవంతం

- శిక్షణను పూర్తి చేసి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలి
- పేద గ్రామీణ వైద్యులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు ఇవ్వాలి
- మండల సమావేశంలో అసోసియేషన్ నేతల డిమాండ్

విజేత, ములకలపల్లి : ములకలపల్లి గ్రామీణ వైద్యులు (ఆర్.ఎమ్.పి) ఎవరైనా సరే తమ పరిధి దాటకుండా, కేవలం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సేవలు మాత్రమే అందించాలని ఆర్.ఎమ్.పి.డబ్ల్యూ.ఏ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ములకలపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆర్.ఎమ్.పి.డబ్ల్యూ.ఏ మండల సమావేశం మండల అధ్యక్షుడు బి. విశ్వాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా కూడా ప్రభుత్వ జిల్లా వైద్య అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యులంతా నిబంధనలకు లోబడి, తమ పరిధిలోనే ఉంటూ కేవలం ప్రథమ చికిత్స సేవలు మాత్రమే అందించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి:సమావేశంలో అసోసియేషన్ నేతలు ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు. ప్రభుత్వం గతంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తామని చెప్పి, మధ్యలోనే నిలిపివేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆ నిలిపివేసిన శిక్షణను వెంటనే పూర్తి చేసి, గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన పేద గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.భారీగా తరలివచ్చిన వైద్యులు:ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి కొమరయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొండలరావు, రామ్మూర్తి, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బి.విశ్వాస్ మండల సెక్రెటరీ రఫీ , నాగరాజు, గంగపురి సురేష్ గంట వెంకటేశ్వర్లు సుభాని, రాంబాబు, సత్యనారాయణ, అందే రమేష్, వెంకటేశ్వరరావు, మండల వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సత్తుపల్లిలో జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ నాయకులు
- అమరవీరుల ఆశయ సాధనకు కట్టుబడి ఉంటామని వెల్లడి
- అమరవీరుల కలల తెలంగాణ నిర్మాణమే లక్ష్యం - బీజేపీ నాయకులు
- జాతీయ జెండా ఆవిష్కరణతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత, సత్తుపల్లి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు బానోతు విజయ్ జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వారి ఆశయాలైన నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా నెరవేరే విధంగా పాలన సాగాలని ఆకాంక్షించారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రాన్ని కొందరు రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నారని విమర్శించారు. అమరవీరుల కలల తెలంగాణ నిర్మాణం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ప్రజల ఆశయాల సాధన దిశగా తమ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, బీజేపీ నాయకులు నూతనకంటి పెద్దిరాజు, చీకటి వసంత రావు, మెరుగు శేషగిరి, షేక్ రహమతుల్లా, కార్తీక్, సుబ్రహ్మణ్యం, వీరబాబు, చారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

విజేత, సత్తుపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రోహన బేగం, డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ రోహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - డిసిసిబి డైరెక్టర్ పట్లోళ్ల అంజిరెడ్డి

విజేత, సత్తుపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రోహన బేగం, డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ రోహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన: మంత్రి దామోదర రాజనర్సింహ**

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలను ద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు.

అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అంతకుముందు ఐబీ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **భీమన్నపల్లి శంకర్ విగ్రహాన్ని సదాశివపేటలోని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత**

విజేత, సంగారెడ్డి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో సదాశివపేట పట్టణ 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరై తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తెలంగాణ ఆవిర్భావ లక్ష్యమని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ తొలి అమరుడా నీకు జోహార్లు అంటూ ఆనాడు మొదటగా 1969 జనవరి 13న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి ఏర్పాటయ్యిందని, ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా పలువురు కలిసి తెలంగాణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. 1969 జనవరి 24న మన సదాశివపేటలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడంతో 14 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో 17 ఏళ్ల విద్యార్థి భీమనపల్లి శంకర్, సారా కృష్ణలు తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని పులిమామిడి మమత గుర్తుచేశారు. వారి కుటుంబాలకు మన ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు.1969 తెలంగాణ ఉద్యమంలో భీమన్ పల్లి శంకర్ తొలి అమరుడిగా చరిత్రలో నిలిచాడన్నారు. వారి విగ్రహాన్ని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. సి.ఎం.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని కోరుకుంటూ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ కమీషనర్, అధికారులు, అనధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# శివార్ వెంకటాపూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద జాతీయ పతకాని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 అనేది తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తుల ఫలితమే.విద్యార్థులు యువకుల త్యాగం 1969 ఉద్యమం నుంచి 2009-2014 వరకు జరిగిన మలి దశ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. వారిలో ఎంతోమంది కాలేజీ విద్యార్థులు, యువకులు తెలంగాణ కావాలని ప్రాణత్యాగం చేశారు.కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ, విద్యార్థి సంఘాలు ఉద్యోగ సంఘాలు కళాకారులు సాహితీవేత్తలు అందరూ కలిసి 14 ఏళ్ల పాటు నిర్విరామంగా పోరాడారు. 2009 డిసెంబర్ 9న కేంద్రం తెలంగాణ ప్రకటించడానికి ఈ త్యాగాలే కారణం.శ్రీకాంతాచారి, వెంకటరమణల వంటి అమరవీరులు ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన తొలి అమరుడు శ్రీకాంతాచారి 2000 సంత్సరం లో ఆత్మహత్య చేసుకున్నారు. తర్వాత వందలాది మంది అదే బాటలో నడిచారు.అందుకే జూన్ 2న జెండా ఎగురవేసిన ప్రతిసారీ "అమర వీరులకు జోహార్లుఅని నినాదం చేస్తారు. తెలంగాణ వచ్చింది ఉచితంగా కాదు రక్తంతో కన్నీళ్లతో త్యాగాలతో సాధించుకున్న ఫలితం అనిఅన్నారు .ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మానస ప్రకాష్,పంచాయతీ కార్యదర్శి నవ్య, పాలకవర్గ సభ్యులు బచ్చల శ్రీనివాస్, పుట్ట యాదమ్మ సత్యనారాయణ,బొక్కి పర్వతలు,పుట్ట మహిపాల్,సత్తయ్య, ముత్యాలు, యాదగిరి,ఆశవర్కర్ నవనీత స్వాతి,నాయకులు సతీష్,రాజు,కుమార్,అశోక్, మహేందర్, జహంగీర్, శ్రీశైలం,చంద్రం శ్రీకాంత్,కిష్టయ్య,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారమైన రోజు

పటాన్చెరు విజేత : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని... పటాన్చెరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి సమీపంలో గల తెలంగాణ అమరవీరుల స్తూపానికి పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కెసిఆర్ గారు నాయకత్వంలో 14 సంవత్సరాలు మలిదశ ప్రత్యేక తెలంగాణఉద్యమం చేపట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారం చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమ రంగాలలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# హరీశ్ రావు జన్మదినోత్సవం సందర్భంగా పాటల సీడీ ఆవిష్కరణ

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యువ నాయకుడు వికాస్ రూపొందించిన ప్రత్యేక పాటల సీడీని మాజీ మంత్రి హరీశ్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, హరీశ్ రావు నాయకత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో హరీశ్ రావు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, నిబద్ధత రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు హరీశ్ రావు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడిగా హరీశ్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.

# జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

విజేత,సంగారెడ్డి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు,ఆర్ డి ఓ,ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్**

విజేత, గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ పంచాయతీ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అమరుల త్యాగాలకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర కల సహకారం అయిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నరేందర్,బిఆర్ఎస్ మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,వార్డు సభ్యులు చిన్న బోయిన మల్లేశం,మ్యాకాల శ్రీనివాస్,దండు కరుణాకర్,మంగి కిషన్,నిరుడి రాజు,చెక్కల స్వామి తాడూరి లక్ష్మణ్,కొండనోళ్ళ లక్షి ,ఊళ్లే లావణ్య,కొండనోళ్ళ లక్షి వారితో పాటు నాయకులు బేతి నరేందర్ రెడ్డి,తలకొక్కుల రాములు,ఎడెల్లి మల్లేశం,కిష్టయ్య గౌడ్,తాడూరి స్వామిగౌడ్,దుర్గాప్రసాద్ గౌడ్,చిన్నబోయిన లక్ష్మణ్, ప్రభాకర్,అంగన్వాడి టీచర్లు,వివో ఏలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

## పారిశుద్ధ్య కార్మికులకు సానిటేషన్ కిట్ల పంపిణీ

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ సానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉదయ్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి ధార మహేందర్ ,వార్డు సభ్యులు కొడపాక అక్షిత మహేష్ ,నారా నాగరాజు, పల్లెపాటి అనిల్ ,ఫీల్డ్ అసిస్టెంట్ పోతరాజు మాధవి, గ్రామస్తులు నారా స్వప్న, వనజ, స్వాతి పాల్గొన్నారు

## బాసర ఐఐఐటీ లో సీటు సంపాదించిన విద్యార్థిని

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తాటికొండ వైష్ణవి 2025 – 2026 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో మండల టాపర్గా నిలిచి బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఐఐఐటి లో సీటు సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పాలనాధికారిచే అందించబడిన శాలువాతో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, సర్పంచ్ సోమల వెంకటేశం, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ జ్ఞాపకతో పాటు ప్రశంసాపత్రంతో సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి బాసరలో సీటు సంపాదించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేస శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీశ్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వర రావు, శ్రీ రాంభట్ల మాధురి, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి , మల్లం చంద్రమౌళి, భూక్య గోవింద్, నారి అనూష, పెద్దాకుల బాస్కర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు దత్తాయి పెల్లి ఇబ్రహీంపూర్ గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తాసిల్దార్ రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరగా రవాణా చేస్తూ గోదాములకు తరలిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని త్వరలో గోదాములకు తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ జిపిఓ పాహిం ,రైతులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సోమల వెంకటేశం, పిఎసిఎస్ కార్యాలయం లో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణ, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, విద్యుత్ సబ్ స్టేషన్లో లో ఏ ఈ బిక్షపతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై తకియోద్దీన్, కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి మండల పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం వద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి, నాయకులు దేవరుప్పుల ఐలయ్య, ధనావత్ రమేష్ నాయక్ పని గట్ల సుదర్శన్ గౌడ్ ,రామగోని వెంకటేష్ గౌడ్, వల్లపు రమేష్ ,బాలు యాదవ్ ,పట్టు నాయక్, పాముల రాజు గౌడ్, అరిగే మైపాల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు. జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ శారద సౌమ్య

విజేత, చింతలపాలెం : చింతలపాలెం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శారద సౌమ్య. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ అనంతరం రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమ కొరకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ వార్డు మెంబర్లు అంగన్వాడి టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బందులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం లోని జేతురం తండా గ్రామపంచాయతీ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ కొన్ని ఏళ్ల నాటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన లో ఎంతోమంది అసలు బాసిన అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ, వాళ్ల పోరాట ప్రాణ, త్యాగ ఫలితమే నేడు స్వరాష్ట్ర స్వప్నం, పరాయి పాలనలో అభివృద్ధికి నోచుకోని నా తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాలు, నినాదంతో మొదలైన పోరాట ప్రస్థానం లో అమరవీరుల కుటుంబాలను స్మరించుకుంటూ, నేడు దేశంలోనే అభివృద్ధిలో ముందడుగు వేసుకుంటూ వెళ్తున్నటువంటి తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో అన్ని వర్గాలకు సమన్యాయాన్ని చేసుకుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అహ్మద్ గారు, ఉప సర్పంచ్ సక్కుబాయి, వార్డు సభ్యులు బద్రు నాయక్, బద్రి బాయ్ ,విజయ భాయ్, గ్రామ సిబ్బంది బాలాజీ నాయక్ పద్మ బాయ్ బిచ్చు నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కొండ భీమన పల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

విజేత, దేవరకొండ : పేద ప్రజల కంటి సమస్యలను తీర్చడం కోసం ఉచితంగా శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో ఎం.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండ భీమనపల్లి గ్రామంలో మంగళవారం శంకర్ నేత్రాలయం వారిచే ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు.ఎం వి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మునుకుంట్ల వెంకట్ రెడ్డి మునుకుంట్ల తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క శిబిరాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కంటిచూపు సమస్యతో బాధపడుతున్న పేదల కోసం ఉచితంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రేపు అధికారికంగా నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యులు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు తోపాటు మాజీ సర్పంచ్ మునికుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, మునుకుంట్ల తిరుమల్ రెడ్డి, ఎం.వి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మునికుంట్ల వెంకటరెడ్డి,ఎన్నారైలు భువనేష్ భుజాల, ఏ టి ఏ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ పాల్ రెడ్డి, వినయ్, గ్రామ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీను రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బంజారా కాలనీలో లోవోల్టేజ్ సమస్య పరిష్కారం
### - 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్

విజేత, దేవరకొండ : దేవరకొండ స్థానిక బంజారా కాలనీలో గత కొంతకాలంగా నెలకొన్న తక్కువ వోల్టేజ్ లో–వోల్టేజ్ విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం లభించింది. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు మంగళవారం ఆమె విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఏఈ తో పాటు ఎలక్ట్రికల్ సిబ్బందిని స్వయంగా సంఘటనా స్థలానికి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు, కౌన్సిలర్ సమక్షంలోనే తక్షణ చర్యలు చేపట్టి లో–వోల్టేజ్ సమస్యను పూర్తిగా పరిష్కరించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కాలనీ వాసులకు ఎలాంటి మౌలిక వసతుల ఇబ్బందులు లేకుండా నిరంతరం అందుబాటులో ఉంటామని, విద్యుత్ సమస్యకు త్వరితగతిన స్పందించి పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారం పట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ , ఎలక్ట్రికల్ సిబ్బంది, స్థానిక యువకులు బంజారా కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలి - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

విజేత మామడ : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం సాయంత్రం దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్, రేవోజిపేట్ గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, మండలంలోని మొత్తం కొనుగోలు కేంద్రాలు, వచ్చిన పంట దిగుబడి, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, గోదాములకు మిల్లులకు తరలించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం, అందుబాటులో ఉన్న హమాలీలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఏమాత్రం ఆందోళన పడవలసిన అవసరం లేదని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్,మేనేజర్ సుధాకర్,తహసిల్దార్ యాదవ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్యదర్శికి, గురుకుల విద్యార్థులకు సన్మానం

విజేత, మామడ : మండలంలోని రాయదారి గ్రామానికి బదిలీపై నూతనంగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి అనసూయను గ్రామస్తులు శాలువాతో సత్కరించి సన్మానించారు.అదేవిధంగా గురుకుల సీట్లు సంపాదించినా విద్యార్థినులు అనుప్రియ, చైత్రలను కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బంక తిరుపతి, ఉపసర్పంచ్ రాథోడ్ గంగు,వార్డు సభ్యులు, గ్రామపెద్దలు చిక్యాల వెంకటేశ్వర్ రావు, చిక్యాల భాస్కర్ రావు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు పీసర సురేష్,మసిండ్ల లక్షి , ధనలక్షి , స్వప్న,తదితరులున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత లక్ష్మణ్ చందా మండలంలో నర్సాపూర్ (w) తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సర్పంచ్ రేణి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ అనేది ఒక పేరు కాదని అది ఒక ఉద్యమం అని మాట్లాడుతూ.నీళ్లు నియమకం అనే ఒక లక్ష్యంతో పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని చెప్పుకొచ్చారు. ఏముంది తెలంగాణలో అని అన్న వాళ్లకు.ఏం లేదు మా తెలంగాణలోనే అనే స్థాయికి మేము వచ్చాం అని ఈ సందర్భంగా గుర్తు చేశారూ . చరిత్ర చదివిన చోటే చరిత్రను తిరగరాశామని చెప్పుకొచ్చాడు . తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతోమంది ఆత్మబలిదానం చేశారని వారిలో వీళ్లను కూడా మర్చిపోలేని.మర్రి చిన్నారెడ్డి. జయశంకర్. కొండ లక్ష్మణ్ బాబు. గద్దర్. భీములక్క. గోరేటి వెంకన్న. (శ్రీకాంత్ చారి అన్న )విద్యార్థుల బలిదానం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ లో సంస్కృతిని పాటల రూపంలో తెలంగాణ అంటే ఏంటో అందరికీ చూపించారని మరోసారి తన మాట రూపంలో గుర్తు చేశారు. మేం పాలకులం కాము ప్రజా సేవకులమని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అదేవిధంగా మండలంలోని నర్సాపూర్(w) బదిలీపై నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీ నరేంద్ర గారిని మంగళవారం శాలువతో సత్కరించి సన్మానించారు . ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి . ఉప సర్పంచ్ రోజా నరేష్. గ్రామ వీడీసి సభ్యులు. గ్రామ వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేగామా ఫీడర్‌లో విరిగిన విద్యుత్ స్థంభం.. 8 నెలలుగా నిర్లక్ష్యం.

### - ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా..? అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి: ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం దేగామా ఫీడర్ పరిధిలోని కొల్హరి శివరాం వద్ద గాండ్ల స్వామి చేనులో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోని విద్యుత్ స్థంభం విరిగి సుమారు ఎనిమిది నెలలు గడిచినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై రైతులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్థంభం ఒక వైపుకు వంగి ప్రమాదకర స్థితిలో ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందోనని రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ పనుల కోసం రైతులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వ్యవసాయ కూలీలు, పశువులు, ట్రాక్టర్లు కూడా ఇదే మార్గంలో సంచరిస్తుండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా వరాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నేల తడిసి స్థంభం పూర్తిగా కూలిపోయే ప్రమాదం మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ సిబ్బందికి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఇటీవల సంబంధిత కాంట్రాక్టర్‌ను కలవగా, స్థంభం మరమ్మతులకు సిమెంట్ అవసరమని, ప్రస్తుతం అందుబాటులో లేదని, వచ్చిన తర్వాత పనులు చేపడతామని చెప్పినట్లు తెలిపారు.అయితే గత కొన్ని నెలలుగా ఇదే సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఉన్న ఈ స్థంభం కూలిపోతే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడమే కాకుండా భారీ ఆస్తి, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రభుత్వ యంత్రాంగం ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు.అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి కొత్త స్థంభాన్ని ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు, గ్రామస్తుల ఫిర్యాదులపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## బషీరాబాద్ మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

విజేత తాండూరు : వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఎంపీడీవో కార్యాలయం నందు సంపత్ కుమార్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు ఎస్ఐ విఠల్, తహసిల్దార్ కార్యాలయం నందు ఉప తహసిల్దార్ రుక్సానా బేగం, బషీరాబాద్ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ అనిలా, జీవన్గి, దామర్ చేడ్, మైల్వార్, నవల్గా, మంతటి, రెడ్డి ఘనపూర్, ఇందర్ చేడ్, ఎక్మాయి,నీళ్లపల్లి,జలాల్పూర్,ఇస్మాయిల్ పూర్, క్యాద్గిర, మర్పల్లి, అల్లాపూర్, భోజనాయక్ తండ, వాల్యనాయక్ తండ,పలు తండాలలో, పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ సర్పంచు, పలువురు రాజకీయ నాయకులు, పంచాయతీ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో , ఎంపీడీవో సిబ్బంది, ఎమ్మార్వో సిబ్బంది, పోలీస్ ఇబ్బంది, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, ఉప సర్పంచ్ రజాక్, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్రావిర్భావ వేడుకలు

విజేత, మామడ : జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం, తెలంగాణ 13 వ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరించి, జాతీయ గీతాలాపాన చేశారు. పలువురు పాఠశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ బహుమతులు పంచి, మిఠాయిలు అందించారు. అందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.జిల్లాలోని ఆయా మండలాల్లో, గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముువ్వన్నెల జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో 72 వ ర్యాంక్ సాధించిన అజయ్

విజేత, మామడ : దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్–2026 ఫలితాలు విడుదలయ్యాయి.మండలంలోని బండల్ ఖానాపూర్ గ్రామానికి చెందిన మద్దెల పద్మ ముత్యం దంపతుల కుమారుడు జాతీయ స్థాయిలో 72 వ ర్యాంకు సాధించాడు.సర్పంచ్ కళ్యాణి సచిన్, ఉపసర్పంచ్ పద్మ ముత్యం, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అక్షిత, గ్రామస్థులు అజయ్ ని అభినందించారు.

## కిసాన్ కుటుంబాల నుండి జవాన్లు..

### అగ్నివీర్ కు ఎంపికైన నలుగురు యువకులు..!

విజేత, మామడ : అగ్నివీర్ రిక్రూట్మెంట్ లో మండలానికి చెందిన నలుగురు యువకులు ఎంపికయ్యారు. పోతారం గ్రామానికి చెందిన గుండెబోయిన పవన్ కుమార్, కమల్కోట్ గ్రామానికి చెందిన విస్లావత్ వసంత్,నితిన్ కోరిటికల్ గ్రామానికి చెందిన ఏలూరి నితిన్ లు వ్యవసాయ కుటుంబం నుండి దేశసేవకై ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

# గోదావరి పుష్కర పనుల ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠి

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని చేపట్టాల్సి ఉన్న పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్ష జరిపారు. దేవాదాయ, నీటి పారుదల శాఖల అధ్వర్యంలో సవరించిన ప్రతిపాదనలను బుధవారం లోగా పంపించాలని, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ తదితర శాఖల ద్వారా కూడా రెండు రోజుల్లో సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా త్రివేణి సంగమ ప్రాంతమైన కందకుర్తి ప్రాంతానికి పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అవసరమైన చోట కల్వర్టులను నిర్మిస్తూ, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, పుష్కర ఘాట్లకు మెరుగులు దిద్దాలని సూచించారు. కందకుర్తి పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించాలని బోధన్ ఆర్డీఓ విజయలక్షి ని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, డీ.ఆర్.ఓ బి.గీత, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

విజేత:బాన్సువాడ:కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొప్పుల గంగాధర్, అధ్యక్షులుగా దుర్గం సాయిలు, ఉపాధ్యక్షులుగా కే.నారాయణ,హెచ్ గాంధీ, ప్రధాన కార్యదర్శిగా పి.విటల్, కోశాధికారిగా పి.సునీల్, కార్యదర్శిగా కుమ్మరి అశోక్, కార్యవర్గ సభ్యులుగా ఎం నగేష్ ఎస్ బాలకృష్ణ ఎన్ శ్రీనివాస్ కే కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ..ప్రెస్ క్లబ్ సమస్యలు పరిష్కరించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు.ఈ ఎన్నిక సీనియర్ జర్నలిస్టు కొప్పుల గంగాధర్ అధ్యక్షతన జరిగింది..

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణల పంపిణీ

విజేత, ఏర్గట్ల , జూన్ 2: ఏర్గట్ల మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) ఆనంద్ రావు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు విద్యార్థులకు తమ చేతుల మీదుగా ఉపకరణాలను అందజేశారు.ఈ సందర్భంగా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ బి. ఉదయ్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం నిజామాబాద్‌లో నిర్వహించిన అలింకో క్యాంప్ ద్వారా మంజూరైన ఉపకరణాలను అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ ఉపకరణాలు విద్యార్థుల దైనందిన జీవన విధానంలో, విద్యాభ్యాసంలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అధికారులు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సహాయక ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, భవిత సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత,ఏర్గట్ల, జూన్ 2:తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈరోజు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఏర్గట్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి అధ్యక్షతన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసీ చైర్మన్ రాధారం నాగరాణి, గ్రామ ఉప సర్పంచ్ సున్నం లక్షి , పాఠశాల ఉపాధ్యాయులు మునురుద్దీన్, ప్రసాద్, రాజశేఖర్, సమిత,సబ్బాని శ్రీనివాస్, విజయకుమార్, రాజేందర్, రాజనర్సయ్య, గంగాధర్, ప్రవీణ్, గంగ మోహన్, నరేష్, ట్వింకిల్, శ్యామల మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠి

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గ్రామ, వార్డు సభల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీ.సీలో పాల్గొన్నారు. సభలను విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియకు సహకరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వీసీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. గ్రామ, వార్డు సభలలో ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కృషి చేయాలని అన్నారు. సభల నిర్వహణకు నిర్ణీత షెడ్యూల్ తయారు చేసి, తదనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఏఓలను నోడల్ అధికారులుగా నియమించి నిర్దేశిత తేదీలలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్ ఆర్మూర్ భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో వార్డుల వారీగా సభలను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై చర్చించాలని అన్నారు. ఈ సభల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వర్షపు నీరు నిలువ చేయడం తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. గ్రామ సభల్లోనూ రైతులకు ఆయిల్ ఫామ్, హార్టికల్చర్, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా, తదితర అంశాలపై పిపిటి ద్వారా తెలియజేయాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోనూ కరెంటు షాక్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాల గురించి ఈ సభల్లో అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ బి.గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, బోధన్ ఆర్డీఓ విజయలక్షి , నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఏఓ వీరస్వామి, సీపీఓ రతన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగ రావు, డీఎఫ్ఓ సిద్ధార్థ్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, వైద్యారోగ్య శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. వ్యవసాయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. చిన్నారులు చూడచక్కని అభినయంతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహూతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర బాలికలు బతుకమ్మ గేయంపై నృత్యం ప్రదర్శించగా, బాలభవన్ చిన్నారులు పచ్చదనం ప్రాముఖ్యతను చాటుతూ పచ్చని చెట్టునురా నేను అనే గేయంపై ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా బాలభవన్ బాలబాలికలు కర్రసాము ప్రదర్శన ద్వారా ఆత్మరక్షణ విద్యను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చిన్నారుల ప్రతిభను అభినందిస్తూ, వారికి జ్ఞాపికలు బహూకరించారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన గృహ నిర్మాణ, ఆర్.టీ.సీ సంస్థలకు బహుమతులు దక్కాయి. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల అమరవీరుల స్మారక స్తూపం వద్ద రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# త్రికోటేశ్వర స్వామి దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు టి డి జనార్దన్ రావు

విజేత కోటప్పకొండ : పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ లో స్వయంభూ మూర్తిగా వెలిసిన శ్రీ కోటేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు డి టి జనార్దన్ జూన్.2- 26 వ తేదీ మంగళ వారం దర్శించుకున్నారు . ప్రత్యేక అభిషేక కార్యక్రమాల పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు నన్నప నేని టరిష్ మానం వెంకటేశ్వరర్లు,దగ్గుమల్లి సాంబశివరావు, చుండి భరత్ పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాద స్వీకరించారు అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# ఆటో కార్మికునికి ఆర్థిక సహకారం

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : ఆటో కార్మికునికి శాసనసభ్య లు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రూ.5,000లు ఆర్థిక సహకారం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు పి 4 కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొలిశెట్టి ప్రతినెలా ఒక ఆటో కార్మికునికి 5వేల రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తున్నారు.స్థానిక జనసేన కార్యా లయంలో మంగళవారం పి4 సేవా కార్యక్రమం నిర్వహిం చారు. పట్టణం లోని ప్రభాత సెంటర్,దుర్గా ఆటో యూనియన్ సభ్యుడు సత్యనారాయణ అనే ఆటోకార్మికునికి రూ. 5వేలు అందజేశారు.ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకుంటున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివా ఆటో యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థికి ఆర్థిక సహాయం

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రతిభావంతు డైన విద్యార్థికి శాసన సభ్యులు, ప్రభత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పది వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడుకి చెందిన దూడల సత్యవతి కుమారుడు చరణ్ శ్రీ సాయి పెంటపాడు ప్రభుత్వ పాఠశాలలో చదివి, 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రథమ స్థానం, పెంటపాడు మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించాడు. స్థానిక జనసేన కార్యాలయంలో మంగళ వారం ఎమ్మెల్యే విద్యార్థి చరణ్ శ్రీ సాయి అభినందించి ఆర్థిక సహకారం అందించారు.తమ కుమారునికి ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే కి విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఆర్థిక భద్రతతోనే మహిళల జీవితాల్లో వెలుగులు : ప్రత్తిపాటి

- సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగి పోతేనే వేగవంతమైన అభివృద్ధి
- సామాజిక సేవా సంస్థలు, సంపన్నులు ప్రభుత్వ ఆశయంలో భాగం కావాలి
- పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి

విజేత చిలకలూరిపేట : రెక్కల కష్టం, శక్తియుక్తులతో జీవించే పేద, మధ్య తరగతి మహిళల జీవితాలు మెరుగుపడి, ఆర్థిక భద్రత లభిస్తేనే, సమాజానికి మేలు జరుగుతుందని, ఆ దిశగా స్వచ్ఛంద సంస్థలతో పాటు.. కార్పొరేట్ సంస్థలు తమ సహాయ సహకారాలు అందించా లని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మంగళ వారం ఆయన పట్టణ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో జి.డి.యం.సి. చైర్మన్ వడ్డణం హరిబాబు తో కలిసి పాల్గొని, 20 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోటరీ క్లబ్ నిర్వాహకుల సేవల్ని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో సామాజిక, సేవా సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ప్రజా సేవకు రాజకీయాలతో పని లేదని, మంచి చేయాలనే ఆశయం, ఆలోచన ఉంటే సరిపోతుంద న్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగినప్పుడే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మారుతున్న కాలంతో పాటు.. సంపన్నులు, సామాజికంగా, ఆర్థికంగా బలంగా ఉన్నవారి ఆలోచనా విధానం మారాలని, అప్పుడే పేదరికమనే జబ్బు మాయమవుతుందన్నారు. ప్రభుత్వ ఆశయానికి ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు, ప్రజల సహకారం తోడైతేనే పీ-4 విజయ వంతంగా అమలవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందిమల్ల జయమ్మ, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, రోటరీ క్లబ్ సభ్యులు ఉప్పుటూరి ప్రసాద్, బోడే రామసుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, కాంతయ్య, అడుసుమల్లి మోహన్ రావు, సాంబశివ రావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు కూలింగ్ కళ్ళద్దాలు అందజేసిన ప్రత్తిపాటి

విజేత చిలకలూరిపేట చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శంకర్ నేత్రాలయం వారి ఆధ్వర్యంలో చిలకలూరిపేట పరిధిలోని రూరల్ మరియు టౌన్ పోలీస్ స్టేషన్లోలో పనిచేస్తున్న వివిధ హోదాలలో పోలీస్ అధికారులకు ఉచితంగా కూలింగ్ కళ్ళద్దాలను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వేసవి కాలంలో పోలీస్ అధికారులు బయట ఎండలకు పని చేస్తూ ఉంటారు అలాంటి వారికి విలువైన ఉచితంగా కూలింగ్ కళ్ళద్దాలు అందించాలి అన్న ఆలోచన రావటం సంతోషకరమని వారిని అభినందించారు. వేసవిలో ఎండదెబ్బ తగలకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రత్తిపాటి తెలిపారు. అందరూ ప్రజా సేవలో తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర కంటి వైద్యులు నడ మానూరి శివరామకృష్ణ (డి.వో.ఏ), పట్టణ, రూరల్ సీఐలు రమేష్, సుబ్బానాయుడు, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న మహంతీర్

విజేత (తాడేపల్లిగూడెం) : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: సామాజిక సేవ, యువజన సాధికారత నాయకత్వ రంగాలలో విశిష్ట సేవలను అందిస్తున్న వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చిరివెళ్ల సాయి మహంతీర్ ప్రతిష్టాత్మకమైన "ఇండియన్ ఐకాన్ అవార్డు 2026"ను అందుకున్నారు. హైదరాబాద్‌లోని విశ్వేశ్వ రయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో "ఎక్సెలెన్స్ ఇన్ యూత్ లీడర్షిప్ అండ్ కమ్యూనిటీ సర్వీస్ " విభాగం లో ఆయనకు ఈ గౌరవం లభిం చింది. భారతదేశ వ్యాప్తంగా యువతలో స్ఫూర్తిని నింపు తూ, విద్య, సామాజిక సేవ, నాయకత్వ వికాసం, విద్యార్థు ల సంక్షేమం సమాజాభివృద్ధి కోసం ఆయన చేపట్టిన కార్యక్రమా లను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ 2026 దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట కృషి చేస్తున్న వ్యక్తులను సత్కరించే వేదికగా నిర్వహించబ డింది. ఈ సంద ర్భంగా చిరివెళ్ల సాయి మహం తీర్ మాట్లాడుతూ, ఈ విజ యానికి ముఖ్యకారకులు జన్మనిచ్చిన తల్లిదండ్రులు చిరివేళ్ల సుభాష్ చంద్ర బోస్ నాగమణి అని చెప్పారు. అసోసియేషన్ చైర్మన్ కారంగుల ఇంద్రనీల్ శివ వర ప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ అవార్డు తన వ్యక్తిగత విజయమే కాకుండా వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు, వలంటీర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, స్పాన్సర్ల, సమాజ సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవమని పేర్కొన్నా రు. యువతలో సేవా భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. విద్యార్థులు, యువత సమాజ హితానికి కట్టుబడి పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలను విజయవంతం గా నిర్వహించిన సాయి మహంతీర్‌కు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ప్రజాప్రతిని ధులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు యువజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం ద్వారా ఆయన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# దూపిశెట్టి వారి నూతన వస్త్ర వేడుకలు

## చిరంజీవి భోగ్యశ్రీని ఆశీర్వదించిన జనసేన యువ నాయకుడు మండలనేని చరణ్‌తేజ

విజేతచిలకలూరిపేట : స్థానిక పురుషోత్తమ పట్టణంలోని దూపిశెట్టి వారి గృహంలో నూతన వస్త్ర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ శుభకార్యంలో జనసేన పార్టీ యువ నాయకులు, ప్రధాత మండలనేని చరణ్‌తేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా వెంకట కృష్ణారావు – నాగశివ పార్వతి దంపతుల కుమార్తె చిరంజీవి భోగ్యశ్రీని ఆయన చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజా రమేష్ ప్రత్యేకంగా కలిసి, హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా దూపిశెట్టి కుటుంబ సభ్యులు చరణ్‌తేజకు ఘన స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. జనసేన యువ నాయకుడి రాకతో సదరు కుటుంబంలోనూ, స్థానిక పరిసర ప్రాంతాల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దూపిశెట్టి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం : పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 33వ వార్డు ఎఫ్ సి ఐ కాలనీ చిరంజీవి పార్క్ వద్ద పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి చేసిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే రూ.3000గా ఉన్న పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి 4 వేలు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుని, మొదటి సంతకం చేశారని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం పేదల సంక్షేమమే ప్రధమ కర్తవ్యం గా గుర్తించి పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు. బటన్ నొక్కి పెన్షన్ ఇవ్వడం కాకుండా స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి పింఛన్లు అంద చేయడంతో పాటు ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానిక సమస్యలను అధ్యయనం చేసే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఇంటింటికి స్వయంగా వెళ్లి పంపిణీ చేస్తున్నామన్నారు. అధికారులు,కూటమి నాయకులు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిరంతరం ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి గురించి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో వైసీపీ దోపిడీ పాలనకు, ప్రజలకు మేలు చేసే కూటమి ప్రభుత్వానికి మధ్యగల వ్యత్యాసాన్ని ప్రజలు అవగాహనచేసుకువాలని కోరారు.మేలుచేసే కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లోప్రభుత్వ అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ మద్ది దేవస్థానం చైర్మన్ రాజాన, సభ్యులు బాధ్యతలు స్వీకరణ..

విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, గురవాయి గూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో మంగళవారం ఉదయం 10.12 నిమిషాలకు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చైర్మెన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు భాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మెన్, రాజాన సత్యనారాయణ అధ్యక్షణలో జరిగిన సాధారణ సమావేశంలో శ్రీమతి ఓబిళ్ళనేని సూర్యభవానీ, చింతపల్లి రత్నసురేష్, ధూళిపాళ్ల సూర్యచంద్ర వెంకట ప్రభాకర్ రావు, శ్రీమతి వల్లూరి సునీత, శ్రీమతి జగన్నాధం వెంకటమ్మ, శ్రీమతి తిరుమలశెట్టి నాగ వరలక్షి అనీల, దూనబోయిన నారాయణ మూర్తి, శ్రీమతి ఆరుగొల్లు సావిత్రిమరియు ఆలయ ఎక్స్ అఫిషియో మెంబర్ వేదాంతం వెంకటాచార్యులు పాల్గొన్నారు. సమావేశంలో శ్రీ స్వామి వారి దేవస్థానం వాహన పార్కింగ్ స్థల కొరతను అధిగమించేందుకు అదేవిధంగా డిజిటల్ సేవలు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ధర్మకర్తల మండలి తీర్మానించినదని ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్ వి చందన తెలిపారు. సమావేశంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

దేవస్థానానికి పోటెత్తిన భక్తులు..

స్వామివారి ఒక్కరోజు ఆదాయం 3.85 లక్షలు..

శ్రీ మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానానికి మంగళవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్థమై దేవస్థానం చుట్టు ప్రక్కల గ్రామాల నుచ్చే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని శ్రీ స్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకున్నారు. శ్రీ స్వామి వారి దర్శనార్థం మధ్యాహ్నం మూడు గంటల వరకు విచ్చేసిన సుమారు 2750 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రంలో అన్న ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా మద్యాహ్నం 3-30 వరకు శ్రీ స్వామి వారి దేవస్థానానికి వివిధ సేవల రూపేణా 3,85,665 రూపాయి లు ఆదాయం లభించింది. శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి అద్యక్షులు రాజాన సత్యనారాయణ మరియు ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్ వి చందన తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# మంత్రి కొలుసు పార్థసారథి ని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

విజేత. బుట్టాయగూడెం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని అమరావతి సచివాలయంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మంత్రి కి పోలవరం నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులు మరియు స్థానిక సమస్యల గురించి మంత్రి పార్థసారధికి వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, గృహ నిర్మాణ పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.నియోజకవర్గ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి , అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని, సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా

తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మనిల్లి బాలు , పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నులకాని రాంబాబు , పోలవరం తెలుగు యువత అధ్యక్షులు ఎల్లపు సురేష్ పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి నేతలను కలిసిన వాసు

విజేత, అమలాపురం ప్రతినిధి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఆదుర్రుకు చెందిన జక్కంపూడి వాసు మంగళవారం పలువురు పార్టీ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు రామచంద్రపురం లో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు రామచంద్రపురం కోఆర్డినేటర్ పెల్లి సూర్య ప్రకాష్ లను కలిశారు వారికి వాసు పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు ప్రతిగా వాసును పార్టీ నేతలు సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఐటి విభాగం అధ్యక్షులు తోరం గౌతం, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల బాబి, మండల యూత్ అధ్యక్షులు మట్టపర్తి శివ, వెలగల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# విధి నిర్వహణలో చేసిన సేవలతోనే గుర్తింపు

విజేత, అమలాపురం ప్రతినిధి,. విధి నిర్వహణలో అందించిన సేవల ద్వారానే తగిన గుర్తింపు గౌరవం లభిస్తాయని అప్పనపల్లి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నైనాల రాఘవ రామయ్య పేర్కొన్నారు నగరం గ్రామానికి చెందిన మహమ్మద్ లియాకత్ అలీ పశ్చిమగోదావరి జిల్లా కాజా జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి గత నెల 31వ తేదీన పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా మామిడికుదురు గోకవరపు గణాధిపతి జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం అలీని వాకర్స్ ఘనంగా సత్కరించారు విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించారని ఆయనను అభినందించారు వీరుతోపాటు పూర్వ విద్యార్థులు పలువురు ఉపాధ్యాయులు. ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సాయిబాబు ,వేగి శ్రీను తోట యేసు ,ఈలి గోపి ఎం చంటి, ఎన్ శ్రీను, కడల శ్రీని వాసరావు, వి బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# వేలేరుపాడు అగ్నిప్రమాదంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి

- సమగ్ర విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు

విజేత . బుట్టాయగూడెం . ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోని వేలేరుపాడులో మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందడం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పూరిల్లు దగ్ధం అయిన ఘటనలో వలగాని సావిత్రి, సిగ పూలమ్మ అనే ఇద్దరు మహిళలు సజీవదహనమై మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. అగ్నిప్రమాదంలో వలగాని సావిత్రి ఇల్లుతో పాటు పక్కనే ఉన్న మరో ఇల్లు పూర్తిగా దగ్ధమవడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున తక్షణ సహాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేసిన ఎంపీ, ప్రమాద స్థలానికి వెళ్లిన కుక్కునూరు సీఐ రమేష్ తో ఫోన్ లో మాట్లాడారు. అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ కొంతమంది స్థానికులు తనకు ఫోన్ చేసిన విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ ప్రమాద కారణాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే క్లూస్ టీమ్ ను రప్పిస్తున్నట్లు, ఏదైనా కుట్ర కోణం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు ఎంపీకి వివరించారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

## ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలు..

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- అన్ని శాఖలు సమన్వయం తో ప్రణాళిక బద్ధంగా పనిచేయాలి..
- 6 జిల్లాల్లో 525 ఘాట్లు
- మెగా సిటీగా రాజమండ్రి
- గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి
- జాతి అంకితం చేస్తామన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు

విజేత,ఎపి బ్యూరో : అత్యంత ప్రతిష్టాత్మకమైన 'గోదావరి పుష్కరాలు - 2027' నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి నుంచే భారీ కసరత్తు ప్రారంభించింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 'అఖండ గోదావరి అభివృద్ధి ప్రాజెక్టు', పుష్కరాల ఏర్పాట్లపై మంత్రుల కమిటీ, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఒక సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పుష్కరాలను అత్యంత వైభవంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు వీలుగా అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలోనే సీఎం ఒక కీలక ప్రకటన చేస్తూ 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు.ఈ పనులు కేవలం పుష్కరాల రోజులకు మాత్రమే పరిమితం కాకూడదని, ప్రస్తుతం కల్పించే మౌలిక వసతులు భవిష్యత్తులో గోదావరి పరివాహక ప్రాంతానికి శాశ్వత ఆస్తిగా మారాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ పుష్కరాల ద్వారా రాజమహేంద్రవరం వంటి చారిత్రాత్మక నగరం ఒక మెగాసిటీగా రూపాంతరం చెందేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి చేసిన విలువైన సూచనలను, సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని ఈ పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. పోలవరం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ సహా మొత్తం ఆరు జిల్లాల పరిధిలో ఈ పుష్కరాల పనులు ముమ్మరంగా సాగనున్నాయి అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో 212 కిలోమీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి నది పరివాహక ప్రాంతంలో పోలవరం జిల్లా గుండాలలో మొదటి పుష్కర ఘాట్ ఏర్పాటు కానుంది. అలాగే కోనసీమ జిల్లా అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలోని గోవాలంక, పశ్చిమగోదావరిలోని నర్సాపురంలో చివరి ఘాట్లను నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం ఆరు జిల్లాల్లో రికార్డు స్థాయిలో 525 ఘాట్లను భక్తుల కోసం అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 288 ఘాట్లను ఆధునీకరిస్తూనే, కొత్తగా మరో 237 ఘాట్లను నిర్మించనున్నారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న 4.5 కిలోమీటర్ల ఘాట్ల పొడవు కాస్తా, భవిష్యత్తులో 9.9 కిలోమీటర్లకు పెరగనుంది. అత్యధికంగా తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లోనే 150కి పైగా ఘాట్ల నిర్మాణం జరగనుంది.ఈ భారీ మౌలిక సదుపాయాల కల్పన కోసం మున్సిపల్ శాఖ పరిధిలో రాజమహేంద్రవరం, నర్సాపురం సహా వివిధ పట్టణాల్లో 1,974 కోట్ల వ్యయంతో 1,660 పనులు, అలాగే పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో 1,080 కోట్ల విలువైన 1140 పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే ప్రాథమికంగా 211.97 కోట్లకు సంబంధించి 132 పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు కూడా మంజూరు చేసింది.గత పుష్కరాల గణాంకాలను పరిశీలిస్తే భక్తుల సంఖ్య అసాధారణంగా పెరుగుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1991లో 1.2 కోట్ల మంది, 2003లో 5 కోట్ల మంది, ఆ తర్వాత 2015 నవ్యాంధ్రప్రదేశ్‌లో 4.86 కోట్ల మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించారు. గతంలో ఒక్క రోజులో అత్యధికంగా 58.26 లక్షల మంది రాగా ఈసారి 2027 పుష్కరాల్లో ఏకంగా 9 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాల కోసం తరలివస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అంతేకాకుండా అత్యున్నత రద్దీ ఉన్న రోజున ఒక్కరోజే దాదాపు 1 కోటి మంది భక్తులు స్నానాలు ఆచరించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ భారీ జనసందోహాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, శానిటేషన్ (పరిశుభ్రత), నిరంతర తాగునీటి సరఫరా, భక్తుల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను అప్రమత్తం చేశారు. సమీక్షా సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, పి.నారాయణ, హోం మంత్రి వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, వాసంశెట్టి సుభాష్‌లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సి ఎస్) జి.సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మరియు దేవాదాయ, వైద్యారోగ్యం, ఆర్థిక, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి మూడు రోజుల పాటు కేరళంలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన...

- కేరళం పర్యటనకు బయల్దేరిన మంత్రి కందుల దుర్గేష్..
- బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్'గా నిలిచిన ఏపీ ఎంపికైన నేపథ్యంలో
- జూన్ 4న జీటీఎం ఎక్స్ పో -2026లో ప్రతిష్టాత్మక అవార్డు అందుకోనున్న మంత్రి దుర్గేష్..
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దార్శనికతకు దక్కిన అరుదైన గౌరవంగా అభివర్ణించిన మంత్రి ..
- కూటమి ప్రభుత్వ పర్యాటక సంస్కరణలకు జాతీయ గుర్తింపు రావడంపై హర్షం..
- 'బ్రాండ్ ఏపీ'కి దక్కిన అరుదైన పురస్కారంగా అభివర్ణన..

విజేత,అమరావతి ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. దక్షిణాదిలోనే అతిపెద్ద ట్రావెల్ అండ్ ట్రేడ్ ఎక్స్‌పో అయిన 'గ్లోబల్ ట్రావెల్ మార్కెట్' (జిటిఎం 2026) ఆంధ్రప్రదేశ్‌ను "బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్" (ఉత్తమ పర్యాటక ప్రచార రాష్ట్రం) గా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో కేరళలోని తిరువనంతపురంలో జరగనున్న 'జీటీఎం ఎక్స్ పో -2026'లో పాల్గొని, ప్రతిష్ఠాత్మకమైన 'మెట్రో ఎక్స్‌పెడిషన్ జిటిఎం టూరిజం అవార్డు 2026' ను స్వీకరించేందుకు మంత్రి కందుల దుర్గేష్ మూడు రోజుల కేరళం పర్యటనకు బయలుదేరారు.కేరళం పర్యటనలో భాగంగా జూన్ 3న తిరువనంతపురంలోని కోవాలం 'ఉదయ్ సముద్ర లీజర్ బీచ్ హోటల్ అండ్ స్పా'లో జరిగే జీటీఎం ఎక్స్ పో -2026 ప్రారంభోత్సవంలో మంత్రి దుర్గేష్ పాల్గొంటారు. అనంతరం జూన్ 4న తిరువనంతపురం 'గోల్డెన్ ప్యాలెస్ కన్వెన్షన్ సెంటర్'లో జరిగే ఎక్స్ పో కార్యక్రమాలకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు కోవాలంలోని 'లీలా తిరువనంతపురం రావిజ్ హోటల్'లో జరిగే జీటీఎం అవార్డ్స్-2026 వేడుకలో దేశవిదేశాల ప్రముఖుల సమక్షంలో ఏపీకి దక్కిన "బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్" అవార్డును మంత్రి దుర్గేష్ అందుకోనున్నారు. ఆ తర్వాత జూన్ 5న తిరువనంతపురం నుండి ముంబయి పర్యటనకు బయలుదేరి వెళ్తారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. "ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారుల బృందం అంతర్జాతీయ స్థాయిలో చేసిన కృషికి దక్కిన అరుదైన గౌరవం ఇది. పర్యాటక రంగంలో మేం తీసుకొచ్చిన వినూత్న సంస్కరణలు, విప్లవాత్మక మార్పుల వల్లే ఈ రోజు జాతీయ స్థాయి ప్రశంసలు దక్కాయి" అన్నారు. ప్రధానంగా నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, అనుబంధ పాలసీలు అదే విధంగా 'బ్రాండ్ ఏపీ' ప్రదర్శనతో సోషల్ మీడియా, అంతర్జాతీయ ప్లాట్‌ఫామ్స్‌పై ఏపీ పర్యాటక సౌందర్యాన్ని సరికొత్త శైలిలో బ్రాండింగ్ చేశామన్నారు. రాష్ట్రంలో టూరిజం యాక్టివిటీ పెంచేందుకు ఏడాది పొడవునా నిరంతరం ప్రతి జిల్లాలో పర్యాటక ఉత్సవాలు నిర్వహించామన్నారు. అంతేగాక సృజనాత్మక ఆలోచనలు, డిజిటల్ ప్రమోషన్స్ ద్వారా అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించామన్నారు. కేరళంలో అందుకోబోయే ఈ జాతీయ అవార్డు ఏపీ పర్యాటక వైభవానికి ముగింపు కాదు,ఇది ప్రపంచ స్థాయి విజయాలకు ఒక ఘనమైన ఆరంభం!" అని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టూరిజం బోర్డులు, హాస్పిటాలిటీ బ్రాండ్‌లు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనే ఈ ఎక్స్‌పో ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి మరిన్ని పెట్టుబడులు, పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## వేలేరుపాడు అగ్నిప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

విజేత వేలేరుపాడు : వేలేరుపాడు మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన విషాదకర అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన మహిళల కుటుంబ సభ్యులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరామర్శించారు. ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ఘటనలో ఒక ఇంటిలో నిద్రిస్తున్న వలగాని సావిత్రి మరియు సిగ పుల్లమ్మ అగ్నికి ఆహుతై మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్యే తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, పోలీసు అధికారులతో ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఘటనపై అనుమానాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో పోలీసులు దీనిని అనుమానాస్పద ఘటనగా నమోదు చేసి, క్లూస్ టీమ్‌తో పాటు ప్రత్యేక బృందాల సహాయంతో దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. ఘటనకు గల అసలు కారణాలను వెలికితీసేందుకు అన్ని కోణాల్లో విచారణను వేగవంతం చేసి, పూర్తి స్థాయి స్పష్టత తీసుకువస్తామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు

కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి బాలకృష్ణ, మెచినేని సంజయ్, కొవ్వల క్రాంతి, పొట్ల మోహన్ దొర, దేవినేని సుధాకర్, సారే బాబ్జీ, ములకలపల్లి నరసింహారావు, ఎం.డి. షాను, మాచర్ల వెంకటేశ్వర్లు, కోడూరి నాగు, గాలి బాలరాజు, సోడే కల్యాణ్, కమ్మచిచ్చు సాయి తదితరులు పాల్గొన్నారు.

## గో టు విలేజ్ - 40 రోజుల కార్యక్రమం జయప్రదం చేయండి..

విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టు విలేజ్- 40 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం దొర మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిద్దు మాదిగ మాట్లాడుతూ గోటు విలేజ్-40 రోజుల కార్యక్రమానికి ఆయా గ్రామాల్లో ఉన్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపు నేపథ్యంలో గో టు విలేజ్-40 రోజుల కార్యక్రమం తప్పకుండా విజయవంతం చేయాలన్నారు. సమావేశానికి ఏలూరు జిల్లా ఇన్చార్జి ఎంఎస్పీ జాతీయ నాయకులు కూచిపూడి సత్యం మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీ నూతన నిర్మాణం, ఎమ్మార్పీఎస్ జండా దిమ్మె నిర్మాణం. మాదిగల విద్యాభివృద్ధి తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఏలూరు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి మురళి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు

చిడిపి గంగాధర్ మాదిగ, దొర మామిడి గ్రామ అధ్యక్షులు కడిమి సురేష్ మాదిగ, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలు విజయవంతానికి అన్ని శాఖలు అధికారులు బృందంగా పనిచేయాలి



విజేత అమలాపురం ప్రతినిధి. గోదావరి మహా పుష్కరాలు విజయవంతానికి రెవె న్యూ, పోలీస్, జల వనరులు పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు ఒక బృం దంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆ శాఖ అధికారులను. ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు శాఖాధిపతులతో రాష్ట్ర సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లకు జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ గోదావరి మహా పుష్కరాలు 2027 ను ప్రతి ష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు.భక్తులకు నూతన అనుభూతిని పంచేలా కోనసీ మలో పక్కా ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలన్నారు.రాబోయే 2027 గోదావరి మహా పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చాలని జిల్లాలో పుష్కర ఏర్పాట్ల ప్రాథమిక ప్రణాళికలపై ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు.ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో ఘాట్ల నిర్మాణం చేపట్టాల న్నారు.ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు కోనసీమ జిల్లాలో పుష్కరాల ఏర్పాట్లు జిల్లా వ్యాప్తంగా ఉన్న గోదావరి తీర ప్రాంతాల్లో భక్తుల రద్దీని అంచనా వేస్తూ పాత ఘాట్ల ఆధునీకరణతో పాటు ముఖ్యంగా అవసరమైన చోట సరికొత్త పుష్కర ఘాట్లను నిర్మించబోతున్నామన్నారు. నదీ తీర ప్రాంతాల్లో భద్రతా చర్యలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.మౌలిక వసతు ల కల్పన రవాణా సౌకర్యాలు కల్పన తో పాటుగా పుష్కర ఘాట్ల కు వచ్చే రహదారుల విస్తరణ, మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల వాహ నాల కోసం విశాలమైన పార్కిం గ్ స్థలాలను ఏర్పాటు చేయాల న్నారు.పుష్కరాల సమయంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకమన్నారు ఘాట్ల వద్ద నిరంతర తాగునీటి సరఫరా, తాత్కాలిక శౌచాలయాల నిర్మాణం, ఘాట్ల ను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియ మించడం జరుగుతుందన్నారు.ప్రతి ప్రధాన ఘాట్ వద్ద వైద్య శిబిరాలు, 24 గంటలూ అందుబాటులో ఉండేలా అం బులెన్స్ సేవలను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు.కోనసీమ సంస్కృతి ఉట్టిపడేలా కోనసీమ అంటేనే ఆతిథ్యానికి, సంస్కృతికి మారు పేరని ఇక్కడికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఆధ్యాత్మి కతతో పాటుగా హోమ్ స్టే వంటి ఆహ్లా దకరమైన అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేపట్టా లన్నారు లైటింగ్, ఘాట్ల అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.సమ న్వయంతో ముందుకు సాగుతూ పుష్కరాల విజ యవంతానికి అందరూ సమి ష్టిగా కృషి చేయాలన్నారుముఖ్యమంత్రి వారి దార్శని కథకు అనుగుణంగా, గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జీరో ఎర్రర్ తో 2027 మహా పుష్కరాలను అద్భు తంగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖో నైదియాదేవి వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి..

## ఖాళీ స్థలాల గుర్తింపు, ట్రాఫిక్ ప్రణాళికలపై కలెక్టర్ ఆదేశాలు

విజేత, రాజమహేంద్రవరం ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి సచివాలయం నుంచి గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణపై మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి , ఎస్పీ డి నరసింహ కిషోర్ జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఇతర అధికారులు బొమ్మూరు కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. జిల్లాలో చేపడుతున్న పుష్కరాల సన్నద్ధత పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారన్నారు. పుష్కరాల కోసం చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా గోదావరి పరివాహక ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా నిలవాలని సూచించారు. రాజమహేంద్రవరం నగరాన్ని మెగాసిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు రూపొందించాలని, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనలో చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాజమహేంద్రవరం నగర పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను వెంటనే గుర్తించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో వాహనాల పార్కింగ్, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు ఈ స్థలాలను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.జిల్లాలో ప్రతిపాదిత 16 పుష్కర్ నగర్‌లకు సంబంధించిన లేఅవుట్ ప్రణాళికలను తక్షణం సిద్ధం చేయాలని తెలిపారు.ట్రాఫిక్ మళ్లింపు మార్గాలపై పోలీసు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నేషనల్ హైవే శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి రహదారుల సామర్థ్యాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల రహదారుల బలోపేతానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.జాతీయ రహదారి-16పై వాహనాల రద్దీకి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, పుష్కరాల సమయంలో అమలు చేయనున్న ట్రాఫిక్ డైవర్షన్ ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పుష్కర్ నగర్‌ల నుంచి ఘాట్ల వరకు షటిల్ బస్సుల నిర్వహణ, ప్రవేశ-నిష్క్రమణ మార్గాల రూపకల్పన, భక్తుల రాకపోకలకు అనువైన రవాణా సౌకర్యాల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పుష్కరాల నిర్వహణలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పుష్కర్ నగర్‌లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ఏర్పాట్లను శాఖల వారీగా సమన్వయం చేస్తున్నామని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రతి శాఖ నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు జిల్లాకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవల సమన్వయంపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. పుష్కర ఘాట్లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన రహదారులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ల వద్ద భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఇన్‌చార్జి డీఆర్వో ఎస్. భాస్కర్ రెడ్డి, జిల్లా అధికారులు కే లక్ష్మీ నారాయణ, ఆర్. సురేష్, వి.వి. గిరి, వి. శాంతామణి, పి. వీణాదేవి, ఎస్‌బీవీ రెడ్డి, మార్టిన్ లూథర్ కింగ్, ఎన్. నిర్మలా కుమారి, టౌన్ ప్లానింగ్ అధికారి మూర్తి, ఎండీ మదర్సా అలీ, వి. వినూత్న, అఖండ గోదావరి అభివృద్ధి ప్రాజెక్టు ప్రతినిధి ఎన్‌వీఎస్ మూర్తి, ఆర్ఎంసీ మరియు వివిధ సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు..

- **బహుళ స్థాయి భద్రతా వ్యవస్థ..**
- **భవనాల భద్రతపై పోలీసు ఉన్నతాధికారుల సమీక్ష.**
- **నిర్మాణంలో ఉన్న భవనాలు పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు..**

విజేత, గుంటూరు ప్రతినిధి : అమరావతి రాజధాని ప్రాంతంలో నూతనంగా నిర్మితమైన హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు బహుళ స్థాయి భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు నిర్మాణంలో ఉన్న శాశ్వత హైకోర్టు భవనాల భద్రతపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.పటిష్ట భద్రత ఏర్పాట్లకు సంబంధించి గుంటూరు రేంజ్ ఐజీ , గుంటూరు జిల్లా ఎస్పీ మార్గదర్శకాలు తెలియజేశారు. అమరావతి రాజధాని నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా తుళ్లూరు మండలం నేలపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాలు శాశ్వత హైకోర్టు భవనాల వద్ద భద్రతా ఏర్పాట్లపై మంగళవారం వెలగపూడిలోని నూతన డీఎస్పీ కార్యాలయంలో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి అంతర్గత సమీక్ష సమావేశం జరిగింది. సమావేశానికి గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి,ముఖ్య అతిథిగా హాజరై, హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాలు, శాశ్వత హైకోర్టు భవనాల వద్ద అత్యున్నత స్థాయి భద్రత కల్పించేందుకు చేపట్టవలసిన చర్యలపై సమగ్ర మార్గదర్శకాలు అందించారు. సమావేశానికి ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, , ఎస్పీఎఫ్ ఎస్పీ ఎం. శంకరరావు, ఐఎస్‌డబ్ల్యూ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, గుంటూరు ఏఆర్ అదనపు ఎస్పీహనుమంతు, ఏపీ హైకోర్టు ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు, తుళ్లూరు డీఎస్పీమురళీకృష్ణ, గుంటూరు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, తుళ్లూరు సీఐ కొంకా శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మల్లికార్జున్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో కొన్ని విషయాలపై అధికారులు చర్చించారు.హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు బహుళస్థాయి భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. వీవీఐపీ మరియు వీఐపీ నివాసాల వద్ద 24×7 భద్రతా సిబ్బంది మోహరింపు ఉండాలన్నారు. ప్రధాన ప్రవేశ ద్వారాలు, అంతర్గత రహదారులు మరియు పరిసర ప్రాంతాల్లో ఆధునిక సీసీటీవీ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. సందర్శకుల ప్రవేశానికి కట్టుదిట్టమైన యాక్సెస్ కంట్రోల్ మరియు వెరిఫికేషన్ విధానాల అమలు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల నిర్వహణ కోసం ప్రత్యేక క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వీవీఐపీ, వీఐపీ రూట్లలో రూట్ భద్రత, ట్రాఫిక్ నిర్వహణ మరియు భద్రతా తనిఖీలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యాలన్నారు. అవసరాలకు అనుగుణంగా పోలీసు, ఎస్పీఎఫ్ మరియు ఇతర భద్రతా విభాగాల సిబ్బంది సమర్థవంతమైన మోహరింపు ఉండాలన్నారు.కమ్యూనికేషన్ వ్యవస్థల బలోపేతం మరియు కంట్రోల్ రూమ్‌తో నిరంతర సమన్వయం చేసుకోవాలన్నారు.పరిసర ప్రాంతాల్లో ఇంటెలిజెన్స్ సేకరణ, యాంటీ-సాబోటేజ్ తనిఖీలు మరియు రెగ్యులర్ డామినేషన్ పెట్రోలింగ్ నిర్వహణ జరగాలన్నారు. హైకోర్టు న్యాయమూర్తుల భద్రతకు అనుగుణంగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అమలుపై అధికారులు క్షుణంగా సమీక్షించారు.సమావేశం అనంతరం గుంటూరు జిల్లా పోలీస్ అధికారులు, ఇంటెలిజెన్స్, భద్రతా విభాగం మరియు ఎస్పీఎఫ్ ఉన్నతాధికారులు నేలపాడు రెవెన్యూ పరిధిలో నిర్మాణంలో ఉన్న హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాలను, శాశ్వత హైకోర్టు భవనాలను సందర్శించి, జరుగుతున్న నిర్మాణ పనులు మరియు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.భవనాల నిర్మాణ పురోగతి, భద్రతా మౌలిక సదుపాయాల ఏర్పాటు, భవిష్యత్తు భద్రతా అవసరాలు, సిబ్బంది మోహరింపు తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు.హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, సమగ్ర భద్రతా వ్యవస్థను అమలు చేయడానికి అన్ని సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులు సూచించారు.

## పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించండి,

విజేత, అమలాపురం ప్రతినిధి, మూడు నుంచి ఐదు ఏళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరుతూ మంగళవారం మామిడికుదురులో అంగన్వాడి కార్యకర్తలు. అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం ప్రీస్కూల్ విద్య ఆరోగ్య సేవలు వంటి ఎన్నో సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు పిల్లల్ని విధిగా అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ ర్యాలీలో అంగన్వాడీ టీచర్లు ఎం అన్నపూర్ణ, వి ఎం జి కుమారి, జి సూర్యకాంతం ,ఎంపీ రమాబాయి, టీ శాంతి, ఎన్ రాజ్యలక్ష్మి పిల్లల తల్లుతండ్రులు పాల్గొన్నారు,

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని పరామర్శించిన మురళీ కృష్ణంరాజు

విజేత,ప్రత్తిపాడు ప్రతినిధి : శంఖవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన యలమంచిలి సత్యవేణి,అలాగే ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన జువ్వల శ్రీను కుమార్తె జ్యోతి శ్రావణి ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆసుపత్రికి వెళ్లి ఇద్దరినీ పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నల్ల వెంకటేష్,జువ్వల రాజా తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో BRSV రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన దత్తాత్రేయ రావు

విజేత తాండూరు : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో BRSV రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ని BRSV నాయకులు దత్తాత్రేయ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, కేసీఆర్ ఆశయాల సాధనపై ఇరువురు చర్చించుకున్నారు. "విద్యార్థి శక్తే తెలంగాణ బలం. BRSV క్యాడర్ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి" అని గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారు దత్తాత్రేయ రావుకు సూచించారు.

## పచ్చిరొట్ట విత్తనాలతో భూసారం పెంపు - ఏఎంసి డైరెక్టర్ జారం చాందిని

విజేత . బుట్టాయగూడెం. బుట్టాయిగూడెం మండలం లక్ష్మీడుగూడెం రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ జారం చాందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపచ్చిరొట్ట విత్తనాల ద్వారా భూసారం పెరుగుతుందని అన్నారు. భూమి సారవంతంగా ఉన్నప్పుడే మనం వేసే పంట దిగుబడి వస్తుందని , అప్పుడే రైతుకు సాగు ఖర్చు తగ్గి , వ్యవసాయం లాభసాటిగా మారుతుందని తెలిపారు. భూసారం కోసం అనేక రకాల కాంప్లెక్స్ ఎరువుల వాడకం వలన రైతులు డబ్బులు ధార పోయడం తప్ప , మరేమి ప్రయోజనం ఉండదని జారం చాందిని తెలియజేశారు.ఈ పచ్చిరొట్ట విత్తనాలు అనగా జనుము, జీలుగ, పిల్లిపెసర 50% మరియు 90% రాయితీ పై మండలం మొత్తం ప్రస్తుతం 9 రైతు సేవకేంద్రాలలో జనుము 62 క్వింటాలు, జీలుగ 29 క్వింటాలు, పిల్లిపెసర 23.16 క్వింటాలు లో అందుబాటులో ఉన్నాయి .రైతులు వ్యవసాయ భూములలో సాగు చేసి కలియదున్నడం ద్వారా భూమి సారవంతమై అధిక దిగుబడులు సాధించవచ్చు మరియు కావలసిన నత్రజని సమృద్ధిగా మొక్కకు అందుతుంది తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి పి. బాలాజీ అన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలపాటి దుర్గారావు , వి ఎ ఎ లు హేమంత్, ఉదయభాను , రైతులు జి.శేషు, పి. వసంత రావు, ఎన్. దుర్గారావు, కె. వెంకటేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

## పోలీస్ స్టేషన్లో మౌలిక సదుపాయాలతో సిబ్బంది పనితీరు మెరుగు

విజేత, అనపర్తి ప్రతినిధి : ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడంతో పాటు పోలీసు సిబ్బందికి మెరుగైన కార్యాలయ వసతులు కల్పించే లక్ష్యంతో అనపర్తి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎర్పాటు చేసిన అదనపు కార్యాలయ గదులను జిల్లా తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిశోర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా పోలీసు సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ అదనపు కార్యాలయ గదులు సిబ్బందికి అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్ల ఆధునికీకరణ, సౌకర్యాల విస్తరణ ద్వారా స్మార్ట్ పోలీసింగ్ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిఎస్పి శ్రీమతి బి. విద్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. ఎల్. వి.కె. సుమంత్, ఎస్సైలు ఎల్.శ్రీను నాయక్, బి. దుర్గ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గర్జనపూడి ఉపాధి హామీ పనులపై ఆరోపణలు

విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : మండలం గర్జనపూడిలో ఉపాధి హామీ పనులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్,అధికార దుర్వినియోగానికి పాల్పడుతునాడంటూ పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.పథకం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉపాధి శ్రామికులు తెలిపిన వివరాలు ప్రాకారం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలకు నిజంగా శ్రమించి పనిచేసే కూలీలకు బదులుగా,ఫీల్డ్ అసిస్టెంట్ తనకు సంబంధించిన బంధువులు, సన్నిహితులు, అనుచరులను ఆటోల్లో పనుల ప్రదేశాలకు తరలిస్తున్నట్లు ఆరోపించారు. అక్కడ కొద్దిసేపు మాత్రమే ఉండి,హాజరు నమోదు చేయించికుని, పనులు చేసినట్లుగా మస్టర్ రోల్స్‌లో నమోదు చేసి,అనంతరం వారిని తిరిగి ఇళ్లకు పంపిస్తున్నారని వాపోయారు.ఇక మరోవైపు,మండుటెండల్లో గంటల తరబడి కష్టపడి పనిచేస్తున్న నిజమైన కూలీలు తగిన గుర్తింపు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు.వాస్తవంగా శ్రమించిన కూలీలకు,కేవలం హాజరు నమోదుతోనే పనులు చేసినట్లుగా చూపబడుతున్న వారికి ఒకే విధంగా వేతనాలు చెల్లించడం అన్యాయమని వారు విమర్శిస్తున్నారు.ఉద్దేశపూర్వకంగా జాబు కార్డుల ను డిలీట్ చేస్తున్నారని,జాబ్ కార్డుల కోసం వచ్చిన కొంతమంది పేదలను వారి కులాల పేర్లతో అవమానకరంగా మాట్లాడటం వంటి ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని, ఇటువంటి ప్రవర్తన ప్రభుత్వ సేవల స్ఫూర్తికి విరుద్ధమని, దీనిపై కూడా విచారణ జరగాలని వారు కోరుతున్నారు.గ్రామంలో జరుగుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మస్టర్ రోల్స్, హాజరు నమోదులు, పనుల ప్రదేశాల్లోని వాస్తవ పరిస్థితులు,కూలీల వివరాలు, జాబ్ కార్డుల జారీ మరియు తొలగింపు ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత, తాండూరు : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తాండూరులో ఘనంగా జరిగాయి. రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.తాండూరులోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి గారు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, మాజీ ఫ్లోర్ లీడర్ శోభారాణి, నాయకులు వెంకట్ రెడ్డి, మంకాల రాఘవేందర్, వరాల శ్రీనివాస్ రెడ్డి, మధు గౌడ్, చందర్, ఇర్ఫాన్, బషరత్, చెన్ బసప్ప, రవీందర్, కౌన్సిలర్లు నవీన సంతోష్ గౌడ్, సుప్రీత కరుణాకర్, నాగలక్ష్మి , జావేద్, యోగానంద్, ఇర్షాద్, సురేష్ నాయక్, నాయకులు అబ్దుల్ సలీం, సంతోష్ గౌడ్, గుండప్ప కరుణాకర్, రుద్రు పాటిల్, భీమ్ సింగ్, అనంత రెడ్డి, చెన్నారెడ్డి, కోట్రికే శ్రీకాంత్, అంజాద్ ఖాన్, ఫైసల్ ఖాన్, అస్ఫక్, బీఆర్ఎస్వీ నాయకులు ఇబ్రహీం, వినోద్, సోహెబ్, తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విజేత కరీంనగర్ : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారం నాడు 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ బలగాల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అదేవిధంగా, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (సి పి వో ) వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలువిజేత కరీంనగర్ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారంనాడు 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ బలగాల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అదేవిధంగా, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (సి పి వో ) వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ గారు జాతీయ జెండాను ఎగురవేశారు.పతాకావిష్కరణ అనంతరం పోలీస్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు సిబ్బందికి, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లను పంపిణీ చేశారు.శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, ప్రజల రక్షణలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేసారు.ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, ఆర్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్నకొండలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**- సుష్మా స్వరాజ్‌ను స్మరించుకున్న బీజేపీ నేతలు**

విజేత, చొప్పదండి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా చొప్పదండి రూరల్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చారాష్ట్రఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ కాకినాడ తీర్మానం నుంచి పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదించే వరకు భారతీయ జనతా పార్టీ నేత, దివంగత సుష్మా స్వరాజ్ అద్వితీయ కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర ఎనలేనిదని ఆయన గుర్తుచేశారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్,ఎడ్ల సురేష్, ఉపసర్పంచ్ నాగసముద్రాల సాయికిరణ్,కార్యదర్శులు కాగిత సాయి, ఐద మారుతి,సోషల్ మీడియా కన్వీనర్ గుండె వెంకటేష్, బూత్ అధ్యక్షులు చీకట్ల శ్రీకాంత్, lతాళ్లపల్లి రవి, నాయకులు రాపల్లి శ్రీనివాస్, పాలోజి వెంకటరమణ, రాములు,గుంట ఐలయ్య, ఇరుకుల్ల రాజు,లచ్చయ్య, మల్లయ్య, తమ్ముడి రాజు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- **జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
- **రేవంత్ సారథ్యంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఎమ్మెల్యే సత్యం**

విజేత,చొప్పదండి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల త్యాగాలు, కోట్లాది మంది ప్రజల దశాబ్దాల పోరాటాల ఫలితంగా మన కలల సాకారమైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవశుభాకాంక్షలు తెలిపారు.ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ,నేడు ఎన్నో విజయాలను సాధిస్తూముందుకు సాగుతోందన్నారు.మన చరిత్ర చాలా గొప్పదని,నిజాం పాలన నుండి మొదలుకొని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు మన పూర్వీకులు చూపిన తెగువ, ఆత్మాభిమానం మనకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. జూన్ 2, 2014న భారతదేశంలో 29వ రాష్ట్రంగా మన తెలంగాణ అవతరించిందని గుర్తుచేశారు. మన ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్య, వ్యవసాయం, సంక్షేమం, ఐటీ మరియు పారిశ్రామిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ , వైస్ చైర్ పర్సన్ పెరుమళ్ళ మానస గంగయ్య గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్,కౌన్సిలర్లు,వివిధ గ్రామ సర్పంచ్‌లు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ పాలక వర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో ఎంపీఓలకు సర్పంచ్ వార్డు సభ్యుల ఘన సన్మానం

విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలోని శంకరపట్నం మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో అనిత ఎంపీఓ ప్రభాకర్లను ఎరడాపల్లి గ్రామ సర్పంచ్ రజిత అశోక్ వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు ఈ సందర్భంగా స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు మండల అభివృద్ధి కోసం అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు .

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేదాజ్ఞలు కొనసాగింపు

విజేత కరీంనగర్ : సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 30వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపధ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

విజేత కరీంనగర్ : కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘికశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గంగాధర పోలీస్ స్టేషన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

విజేత కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగాధర పోలీస్ స్టేషన్లో ఎస్సై వంశీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి ప్రజాసేవలో మరింత కట్టుబడి పని చేయాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో గంగాధర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# తాసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజేత కరీంనగర్ : తిమ్మాపూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ గేయాన్ని ఆలపించారు రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా ఆ రైలు కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు